www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

30 YEARS ANNIVERSARY

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు,కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రసుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మ కాంప్లెక్స్,మెయిన్ రోడ్డు,ఉప్పల్,హైదరాబాద్

Phone & Fax: 040-27201814, 9440391525
Email:prajadarbar94@gmail.com

సంపుటి : 30, సంచిక : 348 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | THURSDAY, 03 APRIL 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

## లోక్‌సభలో వక్ఫ్ చట్టసవరణ బిల్లు





- చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు
- లేకుంటే పార్లమెంట్ స్థలం కూడా వక్ఫ్‌దే అంటారు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు.

## రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

- మా రాష్ట్రంలో ఆమోదించిన బిసి బిల్లును ఆమోదించండి
- గుజరాత్‌లో అమలుచేయాలని మేం కోరడం లేదు
- మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డవద్దు
- జంతరమంతర్ బిసి ధర్నాలో సిఎం రేవంత్ రెడ్డి




**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని..

...(మిగతా 4లో)

## తక్కువకాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత

- భూముల కాపాడటంలో బీఆర్ఎస్ ఎంతో శ్రమించింది
- రేవంత్‌కు పాలన చేతకావడం లేదు : ఎమెల్సీ కవిత



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** సీఎం రేవంత్ పాలన ఎవరికి అర్థం కావడం లేదని.. ఇంత తక్కువ కాలంలో ప్రజావ్యతిరేకత కూడగట్టుకున్న సీఎం ఆయనే అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దుశ్చర్య వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారు అని ఆమె అన్నారు. బుధవారం ఆమె మీడియాలో మాట్లాడుతూ హైదరాబాద్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆమె పేర్కొన్నారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారన్నారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళవద్దన్న ఉద్దేశంతో

...(మిగతా 4లో)

## ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు



విద్యార్థులను చితకబాదిన పోలీసులు


4

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

ఏప్రిల్ 30 వరకు పెంచుతే ఆదేశాలు

## నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

- రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు
- మెదక్, నిజామాబాద్ నేతలకు కెసిఆర్ సూచన



**గజ్వేల్, ప్రజాదర్బార్ :** భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమవేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్య నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ

...(మిగతా 4లో)

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

### సమయాన్ని పొడిగించిన యాజమాన్యం



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిముషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది.

...(మిగతా 4లో)

## ప్రొఫెసర్లపై లాఠీచార్జీ బాధాకరం

### రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్‌పాలన



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** విద్యావంతులైన ప్రొఫెసర్ల లాఠీచార్జీ చేయడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత నాలుగు రోజుల నుంచి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయం శాంతియుతంగా నిరసన చేపట్టిన ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని రేవంత్ రెడ్డి సోకాల్డ్ ప్రజాపాలన తలపిస్తుందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. హెచ్‌సీయూ విద్యార్థులు, వారికి మద్దతుగా నిలిచిన ప్రొఫెసర్లపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## అడవులో వణ్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?



- హెచ్‌సీయూ ఘటన ఫలితం రేవంత్ అనుభవిస్తాడు
- రేవంత్‌ను జైలులో పెడితే కానీ.. రాష్ట్రం ప్రశాంతంగా ఉండదు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** ఎంతమంది మేధావులు, విద్యావంతులు హెచ్చరిస్తున్నా హెచ్‌సీయూ భూములను లాక్కుంటున్నారని.. ఇది ఫలితం రేవంత్‌రెడ్డి తప్పక అనుభవిస్తాడని ఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వంసం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఊర్లలో ఎడ్ల బండి మీద ఇల్లు కట్టడానికి వాగు నుండి తట్ట ఇసుకను తీసుకపోతే ఆ బండిని సీజ్ చేసి స్టేషన్‌లో పెట్టే పోలీసులు, రెవెన్యూ

...(మిగతా 4లో)

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
THURSDAY, 03 APRIL 2025

# గాంధీ నగర్‌లో శతాధిక వృద్ధురాలు మృతి



**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ ఏప్రిల్ 2**

కారేపల్లి మండలం లోని గాంధీ నగర్ లో బుధవారం శతాధిక వృద్ధురాలు మృతి చెందారు. గాంధీనగర్ గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు అల్లూరి మాణిక్యమ్మ (110) వయోభారంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మాణిక్యమ్మకు ఒక కుమారుడు ఉన్నాడు.గత కొంత కాలం క్రితం మృతి చెందాడు.కోడలు ఉంది, ఒక మనవడు ఉన్నాడు, ముని మనవరాలు ముని మనవరాలు ఉన్నారు. ఆరోగ్యంగా ఉండేదని కుటుంబసభ్యులు పేర్కొన్నారు. మనుమళ్ళు, ముని మనమళ్లను కూడా ఆమె చూసిందని వివరుంచారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్



**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ ఏప్రిల్ 2**

సింగరేణి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ తొలి ఉద్యమకారుడు సాదికలి కి ఇటీవల రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ జిల్లా మైనారిటీ నాయకుడు ఎస్ కె గౌసుద్దీన్ బుధవారం బారి ఇంటికి వెళ్లి డాక్టర్ సాదిక అలీ ని పరామర్శించారు. ఇటీవల కారేపల్లి నుండి ఖమ్మం స్కూటీ పై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. స్పృహ తప్పి రోడ్డు పక్కన పడి ఉండగా అటుగా వెళుతున్న కొందరు వ్యక్తులు వెంటనే ఆటోలో ఎక్కించుకొని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇటీవల తన ఇంటికి చేరుకున్నరు. ఎస్కే గౌసద్దీన్ తన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, అతను త్వరగా కోలుకోవాలని కోరారు. తన వంతు సహాయం గా సాదికలి కి ఐదువేల రూపాయలు నగదుఅందించి తన విశాల హృదయాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో డొంకెన రవీందర్ గౌడ్, తెలంగాణ ఉద్యమాలు నాయకు చందు నాయక్, షేక్ మోసిన్ సద్దాం, అబ్దుల్ వాహద్, షేక్ యాసిన్, ఫిరోజ్, షేక్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి



**మెట్పల్లి ఏప్రిల్ 2 (ప్రజా దర్బార్ ప్రతినిధి)**

మెట్పల్లి మండలం వేంపేట గ్రామంలో బుధవారం రోజున సన్నబియ్యం పథకాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి ప్రారంభించారు,ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట తూచా తప్పకుండా చేసుకుంటపోతుందని ప్రజలు కూడా అందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పల్లి శేఖర్ గౌడ్ , గోరువంతుల ప్రవీణ్,అల్లూరి సురేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు గోపిడిరాజారెడ్డి,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మరంపల్లిరమేష్ ,పెంటపర్తిశీను, లావణ్య గ్రామపంచాయతీ సిబ్బంది,డీలర్ మురళి తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి
# నివాళులు అర్పించిన గౌడ సంఘం నాయకులు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 02, ప్రజాదర్బార్ ప్రతినిది:**

ఎల్లారెడ్డిపేట మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంట కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 315 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు అని కొనియాడాడు. ప్రభుత్వం పాపన్న గౌడ్ జయంతి మరియు వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పందిల్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కోల నారాయణ గౌడ్, క్యాషియర్ పందిర్లా సుధాకర్ గౌడ్, డైరెక్టర్లు పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, గంట ఎల్లయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నరస గౌడ్, పంధిర్లా లింగ గౌడ్, పందిర్ల పర్శరాములు గౌడ్, చింతకింది కిషన్ గౌడ్, గంట రమేష్ గౌడ్, గంట స్వామి గౌడ్, పరికి శ్రీనివాస్ గౌడ్, గంట సతీష్ గౌడ్, గంట దేవ గౌడ్ గంట వెంకటేష్ గౌడ్ ఆకుల అంజా గౌడ్ పాల్గొన్నారు.

# గుట్టుగా రాత్రికి రాత్రి నకిలీ బీటీ త్రీ విత్తనాల దందా..!

- పగలు బుకింగ్ రాత్రి వేళలో సరఫరా..
- ఒక్క ప్యాకెట్ 1500 నుంచి 2000 వరకు అమ్మకాలు..
- విడి విత్తనాలు బట్ట సంచుల్లో ప్యాక్ చేసి నేరుగా ఇంటికి
- బీటీ త్రీ విత్తనాలకే ముగ్గు చూపుతున్న రైతులు.
- గ్రామాలలో రైతులకు 50% బీటీ 3 విత్తనాలు చేరాయి
- అరికట్ట లేకపోతున్న వ్యవసాయ అధికారులు..









**మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 02:-**

పత్తి సీజన్ ప్రారం భానికి ముందే నకిలీ పత్తి విత్తనాలను నిషేధిత బీటీ3 అమ్మేందుకు దళారులు కొత్త వ్యాపారులు సిద్ధమయ్యారు. మరిపెడ మండలంలో కొందరు వ్యాపారులు కొందరు ముఠా సభ్యులు పక్క రాష్ట్రాల నుంచి వాహనాల ద్వారా నకిలీ పత్తి విత్తనాలను దిగుమతి చేస్తున్నారు. వాటిని ఎవరికి అనుమానం రాకుండా మామిడితోటల్లో, ఇండ్లలో, రాత్రి సమయంలో రహస్య ప్రదేశాల్లో నిల్వ చేస్తున్నారు. పత్తి సీజన్‌లో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారుల నిఘా ఉంటుందని ముందుగానే తరలించి రైతులకు విక్రయిస్తున్నారు. యేటా నకిలీ పత్తి విత్తనాలు అమ్మే వ్యాపా రులపై పీడీయాక్టు కేసులు నమోదు చేస్తున్నా నకిలీ పత్తి విక్రయాల దందా ఆగడం లేదు. మరిపెడ మండలం ఖమ్మం సూర్యాపేట మహబూబాబాద్ మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతంలో ఉండడంతో ఎక్కువ ఈ ప్రాంతంలో నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తున్నారు. ఇతర ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు వ్యవసాయం నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కర్నూలు, నంద్యాలతోపాటు గుజరాత్, మహారాష్ట్ర నుంచి నకిలీ పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తూ ఇక్కడి రైతులకు విక్రయిస్తున్నారు.మరిపెడ మండలంలో పత్తి పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. గత ఏడాది సీజన్‌లో వేల ఎకరాల్లో బిటి త్రీ పత్తి సాగు చేశారు. వర్షాకాలం జూన్, జులై నెలల్లో పత్తి పంట వేయడానికి రైతులు సిద్ధమవుతారు. సాగు చేసే సమయంలో వ్యవసాయ, పోలీసు, టాస్క్‌ఫోర్స్ అధికారులు నిఘా ఉంటుంది. అలాగే ఎప్పటికప్పుడు వాహనాలను, ఎరువులు, విత్తనాలు విక్రయించే షాపులను తనిఖీ చేస్తుంటారు. ఆ సమయంలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మాలంటే అక్రమార్కులకు కష్టంగా ఉంటుంది. దీంతో మూడు నెలల ముందే నకిలీ విత్త విత్తనాల దందాకు అక్రమార్కులు తెర లేపి ముందుగానే రాత్రికి రాత్రే సరఫరా చేస్తున్నారు. గ్రామాలలో ఈ నోట ఆ నోట విత్తనాలు తెచ్చారా అని గుసగుసలు లాడుతున్నారు.

### ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి..

నిషేధిత పత్తి విత్తనాలు విక్రయించే వారు వివిధ రాష్ట్రాల నుంచి జిల్లాలోని ఆయా ప్రాంతాలకు తరలిస్తున్నారు. గుజరాత్, మహా రాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వాహనాల్లో జిల్లాకు తీసుకువస్తున్నారు. ఈ విత్తనాలను ఆయా గ్రామాల్లోని స్థానిక ఫెర్టిలైజర్ షాపుల ఓనర్ల ,చిన్న వ్యాపారులతో కలిసి రైతులకు అంటగడుతున్నారు. కిలో విత్తనాలను రూ.1500 నుంచి 2000ల వరకు విక్రయిస్తున్నారు.రైతులు సైతం బీటీ3 విత్తనాలను కొనుగోలు చేయడనికి ఆసక్తి చూపుతుండడంతో అక్రమ




వ్యాపారులకు వరంగా మారింది. గత మూడు సంవత్సరాల నుండి మరిపెడ మండలంలో ఉకల్ , తానంచర్ల, బృహన్నపురం , గుండెపూడి, దేశ తండా, మాకుల తండా, రాంపురం, నీలి కుర్తి, బాబుజి గూడెం, ఇంకా పలు ప్రాంతాలలో ఎక్కువ శాతం నకిలీ పత్తి విత్తనాలను వ్యాపారులు విక్రయిస్తున్నారు. యేటా ఈ ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు విక్రయించే అక్రమార్కులపై చర్యలు శూన్యం కేసులు నమోదు చేస్తాం అనడం తప్ప గతంలో దొరికిన వారిని వదిలేసి దాకనాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో సీజన్‌కు ముందే ఇప్పటికే పలువురు వ్యాపారులు బీటీ 3 విత్తనాలను దిగుమతి చేసుకుని లక్షల రూపాయల విలువ చేసే విత్తనాలను రాత్రికి రాత్రే నిల్వ ఉంచి విత్తనాలను రైతులకు అంటగడుతున్నారని గుసగుసలాడుతున్నారు. ప్రభుత్వం నిషేధించిన బీటీ–3 పత్తి విత్తనాల సరఫరా తాజాగా వెలుగులోకి వచ్చిన అధికారులకు తెలిసి తెలవనట్టుగా ఉండటం గమనార్హం ప్రమాదకరమైన గ్లైఫోసేట్ గడ్డి మందును తట్టుకునే శక్తి బీటీ–3 విత్తనాలకు ఉండడంతో ప్రభుత్వం నిషేధించింది. అక్రమా ర్కులు గుట్టు చప్పుడు కాకుండా బీటీ–3 విత్తనాలు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు ఈ గ్లైపోసెట్ వాడే బిటి త్రీ పత్తి విత్తనాలను అరికట్టలేకపోతున్నారు.

### నకిలీ విత్తనాలతో దుష్ప్రభావం...

పోలీసుల దాడుల్లో అధికంగా పట్టుబడుతున్న వా టిలో నిషేదిత బీటీ–3 విత్తనాలతోపాటు హెచ్‌టీ కాటన్ హెర్బిసైడ్ టాలరెన్స్ అధికంగా ఉంటున్నా యి. ఇవి జన్యు మార్పిడి చేసిన పత్తి విత్తనాలుగా వ్యవసాయ అధికారులు, పోలీసులు పేర్కొంటు న్నా రు. ఈ విత్తనాలు గ్లైఫోసెట్ అనే కలుపు మందును తట్టుకుంటాయి. ఈ కలుపు మందు పత్తి పంటను కాకుండా మిగతా అన్ని కలుపు మొక్కలను నాశనం చేస్తుంది. అయితే గ్లైఫోసెట్ మందు క్యాన్సర్ కారక మని రుజువు కావడంతోపాటు పర్యావరణానికి కూ డా హాని కలిగిస్తున్నందున ప్రభుత్వం దాన్ని నిశేధిం చింది. హెచ్‌టీ కాటన్‌తో పర్యావరణంతో పాటు ప్రాణులపై పడే ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ చవ కగా లభిస్తున్నందున రైతులు సాగు చేసేందుకు మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండా నిషేధిత విత్తనాల కారణంగా భూసారం దెబ్బతినే ప్రమాదం ఉంది. భూములను కౌలుకు తీసుకుని సాగు చేసే వారికి భూమి జీవితకాలంతో సంబంధం లేకుండా అధిక దిగుబడే లక్ష్యంగా ఉంటుంది. ఈ కా రణంగా కైలు రైతులు నిషేధిత విత్తనాల వైపు అధి కంగా మొగ్గ చూపే అవకాశాలు ఉన్నాయి. పోలీసు వ్యవసాయ ఇంటలిజెన్స్ విజిలెన్స్ శాఖలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తే గాని నకిలీ బీటీ త్రీ విత్తనాల దందాను అరికట్టలేమన్న అభిప్రాయాలు రైతు వర్గాల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

# సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లాప్రతినిధి,ఏప్రిల్02(ప్రజాదర్బార్)**

బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిబీసీడిఓకె ఉపేందర్, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారులు మల్లేశం, కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ వెంకటరమణ, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి, జిల్లా ఏబీసీడిఓ భీమరాజు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ

**చేవెళ్ల,ఏప్రిల్ 01( ప్రజా దర్బార్ )**

చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం కోర్టు హాల్లో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.నూతన అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కృష్ణ,నర్సింలు ప్రధాన కార్యదర్శిగా మహేష్ గౌడ్, జాయింట్ సెక్రెటరీగా యాదగిరి గౌడ్ ట్రెజరర్ గా రవీందర్ రెడ్డి లైబ్రేరియన్ గా మల్లేశం,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ప్రభాకర్ రెడ్డి,మహిళా కార్యదర్శిగా గీతా వనజాక్షి ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా యాదయ్య ప్రదీప్ రెడ్డి ప్రకాశం శివరాజ్ గౌడ్ రవీందర్ తదితరులకు ఎన్నికల అధికారులు రవిశంకర్ గౌడ్, పాండురంగారెడ్డి బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బార్ అసోసియేషన్ తరపున న్యాయవాదుల సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.ప్రస్తుతం కోర్టుహాలు సరిపోవడంలేదని అందుకు అనుగుణంగా ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి కొత్త స్థలం కేటాయించడానికి నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సంపాదకీయం

## కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ధి జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్ధిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప ఆమ్మరాదు. సన్నబియ్య, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియ్‌సగా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్టానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్÷–కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి. మాటలు, పదేపదే విమర్శలు కట్టిపెట్టి ప్రజల కోం అంతా కలసి పనిచేయాలి. హైదరాబాద్ భూముల వివాదాన్ని పక్కన పెట్టాలి. వాటిని అమ్మాలన్న ఆలోచనను పక్కకు పెట్టాలి. అందుకు ప్రత్యమ్నాయంగా ఉచిత పథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ గత చరిత్ర పునరావృతం కాగలదు.

# శ్రీ రామనవమి వేడుకలకు ముస్తాబైన దేవస్థానం

**16 కాళ్ల మండపంలో కళ్యాణం..**

**కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు**





**మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 02:–** సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం లో ఈనెల 6 న ఆదివారం జరిగే శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్తలు ఆలయ నిర్వాహణాధికారి ప్రధానర్చకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రామాలయాన్ని అన్ని అంగులతో భక్తులు తిలకించే విధంగా విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఇతర రాష్ట్రాల నుండి ఇతర జిల్లాల నుంచి ఈ స్వామివారి కళ్యాణానికి తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. 16 కాళ్ళ మండపంలో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. శ్రీరామరక్ష సర్వజగద్రక్ష శ్రీలక్ష్మీనరసింహా సమేత సీతారామ చంద్రస్వామి వారి దేవాలయంగుండెపూడి గ్రామం మరిపెడ మండలం మహబూబాబాద్ జిల్లా. గ్రామంలో దాదాపు 182 సంవత్సరాల క్రితం ఈ గ్రామ దొరవారైన నూకల వెంకటనరసింహరెడ్డి ప్రతి సంవత్సరం భద్రాచలం స్వామి వారి కళ్యాణానికి వెళ్తూ స్వామివారిని ఆరాధిస్తూ ఉండగా ఒకరోజు ఆ భద్రగిరీశు డైన శ్రీరామచంద్ర ప్రభువు దొరవారికి స్వప్నంలో సాక్షాత్కరించి నీ భక్తికి మెచ్చాను భక్తా ఈ క్షేత్రంలో మాదిరిగానే స్వామివారి తొడమీద అమ్మవారు కుర్చోనే ఉండటం గ్రామానికి పడమర దిక్కున గల గుట్టలో నా విగ్రహాలు ఉన్నాయి. ఆ విగ్రహాలను తెచ్చి నా గుడి కట్టించమని స్వామి వారు వారితో చెప్పి అదృశ్యమవ్వగా వెంటనే స్వప్నంలో నుండి మేల్కొన్న ఆ దొరవారు భక్తి శ్రద్ధలతో వెళ్ళి స్వామివారు చెప్పిన ప్రదేశములో వెతుకగా అద్భుతముగా అక్కడ శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ స్వామి మూలవిరాట్ విగ్రహాలు లభించగా అత్యంత ఆనందముతో అన్ని హంగులతో స్వామివారి ఆదేశానుసారము గుండెపుడి గ్రామంలో ఈ ఆలయ నిర్మాణం చేయటం జరిగినది. ఆ కాలంలో అనోటా, ఈ నోటా స్వామివారి మహత్తుని వినిన నిజాంనవాబు కూడా స్వామి వారిని దర్శించుకొని ముగ్ధుడై ఆలయానికి కొంత భూమిని ఇవ్వడం కూడా జరిగినది.

**ఆలయ విశిష్టత:–**

దేశంలోనే ఉత్తరాయణంలో ఒకసారి దక్షిణాయనంలో ఒకసారి సూర్యకిరణాలు స్వామివారి మీద పడటం ఈ క్షేత్రంలో తప్ప ఎక్కడా చూడలేము.దసరా సమయంలో 11 రోజులు, రథసప్తమి సమయంలో 11 రోజులు స్వామివారి మీద సూర్యకిరణాలు పడటం జరుగుతుందిఖండాంతరాలకు వ్యాపించిన స్వామివారి మహత్తును విని ఎందరో వివాహం కానివారు, సంతానం లేనివారు, ఉద్యోగాలు రానివారు స్వామివారిని దర్శించుకొని స్వామివారి అనుగ్రహంతో వారి కోరికలు తీరటం ఇక్కడ సాధారణమైన విషయం. మారుమూల ఉన్న ఈ ఆలయ విశిష్టతను అందరికి తెలియచేసి అందరినీ తరింపచేయాలనేదే మా ఉద్దేశం.భగవత్ బంధువులారా స్వస్తి శ్రీ చాంద్రమానేన శ్రీ శుభకృత్ నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి ఆదివారం మధ్యాహ్నం గం 11–55 ని లకు పునర్వసు నక్షత్ర సుముహూర్తమున శ్రీ అయోధ్య గుండెపుడి నగరాధీశులు దశరథ మహారాజు గారి జ్యేష్ఠ కుమారుడు, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, సూర్యవంశ ప్రదీపుడు శ్రీమత్ ఇక్ష్వాకు వంశోద్భవుడు సాక్షాత్ శ్రీనారాయణ స్వరూపుడు శ్రీరామచంద్ర స్వామి వారికి శ్రీ మిధిలా బురహాన్పురం నగరాధీశులు వీరధ్వజ



జనక మహారాజు గారి కుమార్తె శ్రీ చతుర్దశ భువనాధీశ్వరి అఖిలాండకోటి బ్రహ్మాండనాయికి తత్వస్వరూపిణి చంద్రవంశ ప్రదీపిక నిమవంశోద్భవి శ్రీ మహాలక్ష్మీ స్వరూపిణి శ్రీ సీతాదేవి ని ఇచ్చి గుండెపుడి లోని శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి 16 కాళ్ల కళ్యాణ మండపంలో వివాహము జరిపించుటకు భగవత్ నిర్ణయమైనది.కావున యావన్మంది భగవత్ బంధువులంతా విచ్చేసి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తరించవలసినదిగా కోరారు.గుండెపూడి గ్రామ ప్రజల బురహన్పురం గ్రామ వాస్తవ్యులు నలబోలు వంశస్తులు శ్రీరామనవమి సందర్భంగా అమ్మవారి తరఫున పట్టు వస్త్రాలు సమర్పించునున్నారు. గుండెపూడి శ్రీ ఆంజనేయస్వామి వారి భక్త బృందం సహకారంతో ఆలయ ధర్మకర్తలు నూకల సుధీర్ రెడ్డి, నూకల కిషన్ రెడ్డి, నూకల కిరణ్ రెడ్డి ఆలయ నిర్వహణాధికారి, ప్రధానార్చకులు సముద్రాల వెంకటలక్ష్మీనరసింహచార్యలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. స్వామివారి ప్రసాద వితరణ జల ప్రసాద వితరణ గుండ గాని ఉప్పలయ్య చిన్న గురుస్వామి దంపతులు స్వామివారికి చేయనున్నారు. అదేవిధంగా స్వామివారి సితాలం పానకం వితరణ భక్తులకు బరహణపురం గ్రామానికి నుండి మంద నరేష్ లావణ్య దంపతులు చేయనున్నారు.

**స్వామివారి కార్యక్రమ వివరాలు**

**– 4 తేదీన శుక్రవారం అంకురార్పణవిష్వక్సేనారాధన పుణ్యాహవాచనం.5 న శనివారం రోజున అష్టదిక్పాలకబలి అగ్నిప్రతిష్ట మూలమంత్ర హవనం ద్వజారోహణం.రాత్రి గరుడముద్ద.**

**– 6 ఆదివారం స్వామి వారి కళ్యాణం.**

**– రాత్రి ఎదుర్కోల్లసేవ (అలక) 7 న సోమవారం రాత్రి7–00గంలకు పొన్నసేవ**

**– ఈ కార్యక్రమ నిర్వాకులు గుండా రామిరెడ్డి. 8న మంగళవారం రాత్రి7–00గంలకు రథసేవ.**

**– ఈ కార్యక్రమ నిర్వాకులు గుండెపుడి గ్రామంలోని రెడ్డి కులస్తులచే నిర్వహిస్తారు. 9 నా బుధవారం రోజు ఉదయం 8–00 లకు వసంతోత్సవం దోపు సేవ**

**– రాత్రి 7–00 లకుపూర్ణాహుతి.**

**– రాత్రి గం 8–00 లకు సప్తవర్ణ సేవలు, ద్వజ అవరోహణం**

**– 10 గురువారం రోజునరాత్రి 7–00 లకుద్వాధశారాధన**

**– రాత్రి 9–00 లక పవ్వళింపు సేవ ఏకాంతసేవ ఈ కార్యక్రమ నిర్వాహకులు పువ్వాడ హరిప్రసాద్ మంజుల దంపతులు నిర్వహిస్తారు. ఆలయం యొక్క కళ్యాణం రోజున శ్రీ వీరభద్ర – డీజే డెకరేషన్ టెంట్ హౌస్ సౌండ్ సిస్టం స్వామివారికి డెకరేషన్ గుండగాని వీరన్న భవాని దంపతులు స్వామివారికి సేవలు అందించనున్నారు.**

# ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు సన్న బువ్వ

**ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున పంపిణీ**

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి**




**మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 02 :–** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పేదవారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం అభినందనీయం అన్నారు. బుధవారం మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో కాంగ్రెస్ యువ నాయకులు నూకల అభినవరెడ్డి తన సొంత గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో తెల్ల రేషన్ కార్డ్ ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ చేయడం నిరుపేదల కుటుంబాలకు ఒక వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆశా వర్కర్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విజయనగర్ కాలనీలో కుక్కలతో హడల్

**- మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదు చేసిన పట్టించుకుని వైనం**

**- కుక్కల బాధ నుండి కాపాడండి మహాప్రభు అంటూ మున్సిపల్ అధికారులు,సిబ్బందికి కాలనీవాసుల వేడుకోలు**



**షాద్ నగర్ 2 ఏప్రిల్ (ప్రజాదర్బార్):–** షాద్ నగర్ మున్సిపాలిటీలోని విజయనగర్ కాలనీ రోడ్డులో గ్రామ సింహాలు రాత్రి, పగలు అనే తేడా లేకుండా నిత్యం సంచరిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై గుంపులుగా కుక్కలు తిరుగుతూ ప్రజలను భయందోళనలకు గురిచేస్తూ కరుస్తున్నాయి.ఈ రోడ్డులో పాఠశాలలు ఉన్నాయి. చిన్నపిల్లలు తిరుగుతా ఉంటారు. అదేవిధంగా కుక్కలు గుంపులుగా సంచరిస్తు చిన్న పిల్లలను, జనాలను బయపెడుతున్నాయి. ఈ పరిస్థితి ఎన్నిసార్లు మున్సిపాలిటీకి విన్నవించిన ఎవరూ పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు మండిపడుతున్నారు.కావున ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సిబ్బంది స్పందించి కుక్కల బాధ నుండి కాపాడాలని వేడుకుంటున్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ : మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**ఏప్రిల్ 2 ప్రజాదర్బార్ పెద్దకొత్తపల్లి..... కొల్లాపూర్..... న్యూస్.... 1**

పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన కళావత్మ గత కొంతకాలంగా మొకాళ్ళ నోప్పితో బాధపడుతూ హైదరాబాద్ కామినేని హాస్పిటల్ లో సర్జరీ చెయ్యడం జరిగింది .

ఈ విషయాన్ని గ్రామ పెద్దల ద్వారా తెలుసుకున్న పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తెలియజేశారు ఆయన వెంటనే స్పందించి కలవతమ్మ చికిత్స నిమిత్తం కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కళావత్మకు సిఎం రిలీఫ్ 1,75,000 రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

కళావతమ్మ కుటుంబ సభ్యులు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంట గంట్రావుపల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య , మాజీ ఎంపీటీసీ రవికుమార్ , నక్కలపల్లి ఉప సర్పంచ్ మల్లేష్ , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
THURSDAY, 03 APRIL 2025

మొదటి పేజీ తరువాయి

## రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు.

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

## అడవులో వణ్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?

అధికారులకు.. అడవిలో వన్యప్రాణుల ఘోష వినిపించడం లేదా..? బుల్డోజర్లు కనిపించడం లేదా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ ఎక్కడ? విద్యార్థులను కిరాయి ఉద్యమకారులన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి రియల్ దందాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ కడుతున్న కట్టడాలను ప్రజలు ఎవరూ కొనకుండా బహిష్కరించాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

## తక్కువకాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత

బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసిందని గుర్తుచేశారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 397 ఎకరాలను ఇతర చోట యూనివర్సిటీకి ఇచ్చామని ప్రభుత్వం వితండవాదం చేస్తుందని మండిపడ్డారు. పరిశ్రమల ఏర్పాటు, భూముల విక్రయం ఆ 397 ఎకరాల్లో చేసుకోవచ్చు కదా..? ప్రభుత్వం పర్యావరణం, ప్రకృతి కోణంలో కూడా ఆలోచించాలి అని కవిత సూచించారు. ఇప్పటికే కాంక్రీట్ జంగిల్ లాగా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు అయితే వాతావరణంపై ఎంత ఒత్తిడి పెరుగుతుందో ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో మై హోమ్ విహంగ నిర్మాణానికి భూములు కేటాయించామనడంలో వాస్తవం లేదన్నారు. మై హోమ్ విహంగా ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్లయితే సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లను పంపించాలని అన్నారు.

## నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు- చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

**హైదరాబాద్, ప్రజాదర్బార్**

హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు.

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ-ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రొసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మా భూములకు పట్టాలు ఇప్పించండి

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కోరిన ఫుల్ మద్ది గ్రామ రైతులు



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్)**

ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటూ, జీవనం సాగిస్తున్న భూమికి పట్టాలు ఇప్పించాలని ఫుల్ మద్ది రైతులు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరారు. హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మంగళవారం వికారాబాద్ మండల ఫుల్ మద్ది గ్రామ రైతులు కలిసి భూ సమస్యలు పరిష్కరించాలని విన్నతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... ఎన్నో ఏండ్లుగా రైతులు సాగు చేసుకుంటున్న భూమిలో ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏ ప్రభుత్వం వచ్చిన ఆ మంత్రి వర్గంలో ఉన్న అటవీ శాఖ మంత్రిని కలిసి తమ బాధను విన్నవిస్తే అప్పటి వరకే అధికారుల నుంచి రైతులకు ఒత్తిడి తగ్గుతుందన్నారు. 1985 కు ముందు ఈ భూమి ప్రభుత్వ భూమిగా ఉండేదని, కానీ 1985 తరువాత ఫారెస్ట్ భూమి అంటూ ఫారెస్ట్ అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని తెలియజేశారు. ఈ సాగు చేస్తున్న భూమి 200 ఎకరాలు ఉందని, దానిలో సాగు చేస్తుంది బిసి, ఎస్సి వర్గాలకు చెందిన దాదాపు 100 మంది రైతులు ఉన్నారని చెప్పారు. కొందరు రైతులకు పట్టాలు కూడా ఉన్నాయని, కొందరికి గతంలో భూమికి శిస్తూ కట్టిన రశీదులు ఉన్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు విన్నవించారు. స్పీకర్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. స్పీకర్ ను కలిసిన వారిలో రైతులు సుదర్శన్, అంజయ్య, లక్ష్మణ్, దానయ్య, బిచ్చయ్య, నర్సింహులు, భుజంగం తదితరులు ఉన్నారు.

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

### ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 2.**

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు.





సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, గాజర్ల అశోక్ గౌడ్, కంకటి రాజవేరు గౌడ్, తిరుపతి గౌడ్, తడక.సుధాకర్ గౌడ్, గట్టు.రవీందర్ గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు జిల్లా కలెక్టర్ ఘన నివాళి

### బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాపన్న వర్ధంతి



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -2, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఘనంగా నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఎల్ డీ ఎం మల్లికార్జున్ రావు బీసీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**ఇల్లందు, ఏప్రిల్1( ప్రజా దర్బార్)**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం వేలానికి పెట్టడం ద్వారా ఇల్లందు నుండి నిరసనకు బయలుదేరుతున్న బి.ఆర్.ఎస్ సమితి యువ నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, షేక్ చాంద్ పాషా లను ముందస్తుగా పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కె.బి.ఆర్ పార్కు వద్ద టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో జరిగే నిరసనకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం హేయమైన చర్య అని పార్టీ నేతలు మంగళవారం ఆరోపించారు. యూనివర్సిటీ ని వేలకానికి పెట్టడం ప్రభుత్వం అనైతిక చర్య అని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు.

## అయ్యప్ప ఆలయంలో మెడికవర్ హాస్పిటల్ బృందంచే ఉచిత టెస్టులు




**నిజామాబాద్ ఏప్రిల్ 02: ప్రజా దర్బార్ ప్రతినిధి:**

నగరంలోని సుభాష్ నగర్ లో గల అయ్యప్ప ఆలయంలో మెడికవర్ హాస్పిటల్ బృందం ఉచిత బిపి, షుగర్ ఇతర టెస్టులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ భక్తులకు ఉచితంగా టెస్టులు నిర్వహించేందుకు ఇక్కడ ఏర్పాటు చేశామని అందరూ వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, అరుణ్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అక్రమ అరెస్టులతో భయపెట్టిస్తే భయపడేది లేదు

### ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ రాంబల్ నాయక్

### లంబాడీల ఓట్లతో గెలిచి లంబాడీలకు మంత్రి పదవిలో చోటు ఎక్కడ

### ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్న రేవంత్ సర్కార్

### రాంబాల్ నాయక్ అరెస్టు, కేశంపేట పోలీస్ స్టేషన్ కు తరలింపు

**షాద్ నగర్ 2 ఏప్రిల్ (ప్రజాదర్బార్):-**




లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనుల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపునిచ్చిన నేపథ్యంలో షాద్ నగర్ నియోజకవర్గంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మూడావత్ రాంబల్ నాయక్ ను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం ఉదయం కేశంపేట మండల పోలీసులు రాంబాల్ నాయక్ అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రాంబాల్ నాయక్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను నొక్కడం కోసమే రేవంత్ రెడ్డి సర్కారు రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన నాయకులను అరెస్టు చేస్తుందని ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. అరెస్టు చేసిన లంబాడీలను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పేదల పాలిట వరం సీఎం సహాయ నిధి

**- సీఎం సాయి నిధి చెక్కులు పంపిణీ**

**- కాంగ్రెస్ సీనియర్ నేత యువర్ నాయకుడు దండు నరసింహ**





**ఏప్రిల్ 2 ప్రజాదర్బార్ పెద్దకొత్తపల్లి.... కొల్లాపూర్.... న్యూస్.... 2**

పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ మాజీ ఎంపిటిసి మరియు కాంగ్రెస్ సీనియర్ యువ నాయకుడు దండు నరసింహ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు టి కృష్ణయ్య మరియు సీన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన బాసారం గ్రామానికి చెందిన వారికి మాజీ ఎంపిటిసి దండు నరసింహ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన నీలమ్మ గుణమోని , రూ.31,000/- ,%ూ%.శివ కుమార్ గారికి రూ.35,000/- మరియు బాచారం గ్రామానికి చెందిన మొలకల శివ శంకర్ గారికి రూ.14,000/- వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును పెద్దకొత్తపల్లి మండలం ముఖ్య నాయకుడు దండు నరసింహ , మరియు పెద్దకొత్తపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి దండు నరసింహ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి 22 సంవత్సరాల నుంచి 40 లోపు వయసు గల ప్రతి ఒక్కరూ ఆరులని తెలిపారు.

లక్ష రూపాయలు రుణం పొందిన అభ్యర్థులు ప్రభుత్వానికి మీరు ఏ బ్యాంకులో అయితే రుణం తీసుకున్నారు ఆ బ్యాంకులు లక్ష రూపాయల గాను పదివేల రూపాయలు మాత్రమే బ్యాంకులకు కట్టవలసి ఉంటుందని అందుకే అర్హత కలిగిన యువకులు అందరూ అప్లై చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి శశికళ శివశంకర్ , సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య ,మాజీ ఉప సర్పంచ్ మాషన్న , మాజీ ఎంపిటిసి కనిరెడ్డి అశోక్ రెడ్డి ,మాజీ వార్డు మెంబర్ బెట్టరీ నాగరాజు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవగారి లక్ష్మయ్య ,తగిలి బాలస్వామి , ఓర మల్లయ్య ,యువనాయకులు బ్యాగరి మల్లేష్ ,మద్రికల్ ఖాజా , రాముడు , రమేష్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్, ప్రతినిధి)**

జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మామడ మండల కేంద్రంలోని రేషన్ షాపును కలెక్టర్ బుధవారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# భైంసా పట్టణ అభివృద్ధి కోసం 265 కోట్ల రూపాయల నిధులు

## రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లిస్తే నిధుల విడుదల

## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజా దర్బార్):**

భైంసా పట్టణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 265 కోట్ల నిధులు విడుదల చేస్తుందని, అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించాలని, తక్షణమే నిధులు ఇచ్చి భైంసా పట్టణ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇటీవల ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కోరారు. ప్రస్తుతం పట్టణ జనాభా 65 వేల 663 మంది ఉన్నారని, అభివృద్ధి కోసం నిధులు కావాలన్నారు. ఇందులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి 60 కోట్ల నిధులు అవసరమని, ఏపీ నగర్, గోపాల్ నగర్ లో డ్రైనేజీల నిర్మాణానికి 16 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు చెప్పారు. మిగతా నిధులను అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. జనాభా పెరిగిన రీత్య టైర్ త్రీ సిటీ కింద పరిగణించాలని కోరారు. అర్బన్ ఇన్ఫ్రా డెవలప్ మెంట్ ఫండ్ కింద ఈ నిధులు ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. అమృత్ సిటీ స్కీం పథకం కింద ఈ నిధులు మంజూరు కానున్నట్లు చెప్పారు.



Lr No. 1507 /MLA-Mudhole/2024-25, Dated: 19-03-2025.

To,
Shri A. Revanth Reddy Garu,
The Honorable Chief Minister,
Govt of Telangana,
Dr. B.R. Ambedkar Secretariate,
Hyderabad.

Respected Sir,

Sub: - Mudhole Assembly Constituency- Bhainsa Municpality-Request for Sanction of ₹265.00 Crore for UGD System and Storm Water Drains in Bhainsa Municipality Under Urban Infra Development Fund (UIDF)-Reg.

_o0o_

With due respect, I wish to submit the following for your kind consideration and sanction.

I am to state that Bhainsa town is one of major town in Nirmal District. After formation as new Districts, there is rapid development and several new colonies are being established all round main town. The town spread over an area of 35.30 sqkm. The population of the town is being increased year by year drastically. The population of the town as per 2011 census is about 49764 and the present population is about 65663.

In this connection, I am to submit that in Bhainsa town, the sewage is flowing in open drains and creating unhygienic conditions. Hence the people of Bhainsa town represented to take up under ground drainage system and there is a requirement for



# హెచ్‌సియు భూముల వేలం నిలిపివేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం



**కడ్తాల్ ప్రజాదర్బార్ ప్రతినిధి ఏప్రిల్02**

హెచ్ సి యు భూముల వేలం నిలిపి వేయాలని బీజేవై యమ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కాంటేకర్ భగీరథ్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల తహసీల్దార్ ముంతాజ్ బేగం కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయమై బీజేవై యమ్ రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు భూములు రేవంత్ రెడ్డి సర్కార్ ఖబ్జా చేసి అమ్ముటకు నిర్ణయించింది. భారీ ఎత్తున జేసీబీ లు ట్రాక్టర్ లను ఇంకా చదును చేసే మిషన్ లను మోహరించింది యూనివర్సిటీ అటవీ ప్రాంతాన్ని చదును చేసే క్రమంలో జేసీబీ ల వలన జింకలు ఇంకా అటవీ జంతువులు మొదలగునవి యూనివర్సిటీ లోని మూగ జీవాలు జింకలు.నెమళ్ళు. కుందేళ్లు ఇంకా అడవి పక్షులు జంతువులు చనిపోవడం జరిగింది ఇట్టి విషయమై న్యాయ పోరాటం చేస్తున్న బీజేపీ బీజే వై యమ్ కార్యకర్తలను మరియు విద్యార్థులను విచక్షణా రహితంగా లాఠీఛార్జ్ చేసి కొడుతూ అక్రమ కేసులు పెడుతున్నారు. వెంటనే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ భూములు వేలం వేయడం నిలిపి వేయాలి ఇంకా వన్య ప్రణుల చావుకు కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలి మరియు రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీ లకు మరియు కళాశాల పాఠశాలల మరియు ప్రభుత్వ ఆస్తులకు శాశ్వత రక్షణ కల్పించాలని న్నారు.లేని పక్షంలో రాష్ట్ర ప్రజలు విద్యార్థులు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హెచ్ సి యు భూముల అమ్మకాలు నిలిపివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కడ్తాల్ మండల అధ్యక్షులు దోనాదుల మహేష్ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి లాల్ జిల్లా కౌన్సిలర్ మెంబెర్ శ్రీశైలం గౌడ్. బీజేపీ సీనియర్ నాయకులు మాన్య నాయక్ జంగం వెంకటేష్ రాందాస్ రెడ్యా నాయక్ శంకర్ నాయక్ బీజే వై యమ్ మండల ఉపాధ్యక్షులు సురేష్. మధు. కళ్యాణ్. పవన్ సాయి శ్రీకాంత్.మరియు బీజేపీ నాయకులు పొగాకు వెంకటేష్ మాల్య. బోల్గం నరేష్ గిరిజన మోర్చా నాయకులు శ్రీకాంత్.మరియు అలవాల మల్లేష్. ఎదుల మహేష్.బోదాసు రవి. మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5వ తేది సామూహిక హనుమత్ పడిపూజ మహోత్సవం

**నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 2,ప్రజాదర్బార్:**

నిజాంసాగర్ మండలంలోని బ్రహ్మన్ పల్లి గ్రామ గేట్ వద్ద అంజనాద్రి ఆలయంలో ఈనెల 5వ తేదీన శనివారం సాయంత్రం 6 గంటలకు సామూహిక హనుమత్ పడిపూజ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అంజనాద్రి ఆలయ నిర్మాణకర్త పట్లోళ్ల కిషోర్ కుమార్ బుధవారం తెలిపారు.శ్రీశ్రీ బ్రహ్మశ్రీ రాజేశ్వర్ శర్మ మల్లూర్ పీఠం గారి ఆద్వర్యంలో పడిపూజ కార్యక్రమం జరుగుతుందన్నారు. పడిపూజ అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి హనుమాన్ దీక్ష స్వాములు,రామబంటులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు.



# కుప్పగండ్ల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు

**మాజీ సర్పంచ్ మక్తాల శేఖర్**



**వెల్దండ:ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్)**

మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో బుధవారం మాజీ సర్పంచ్ మోక్తాల శేఖర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడారు..వేసవి కాలం లో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్ర కేంద్రా న్ని ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి మట్ట బాలకృష్ణ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ కావాటి నారయ్య గోరేటి దశరథం జల్లెల శీను,మాడుగుల నరసింహ,చంటి,కోమ్మ గోని జగన్ గౌడ్ కానుగుల ఎలిశెట్టి బలిజ మల్ల ప్ప వావిళ్ళ జంగయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా ప్రారంభించింది



**కొందుర్గు ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్):-**

కొందుర్గు మండలం ముట్పూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితమై, సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఉత్సాహంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పురుషోత్తం రెడ్డి, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు నాణ్యమైన తక్కువ ధరలో బియ్యం అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు స్థానిక నేతలు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని అనేక మంది నిరుపేద కుటుంబాలకు మేలుజరుగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికార ప్రతినిధులు పాల్గొని, ప్రభుత్వ పథకాలపై ప్రజలను అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం పేదల ఆకలి తీర్చడంలో ఎంతో దోహదపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఇదే విధంగా, అన్ని గ్రామాల్లోనూ ఈ పథకాన్ని విస్తరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి, మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలను అమలు చేయాలని గ్రామస్థులు కోరారు.

# పెద్ద బోనాలలో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ



**సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 02, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

సిరిసిల్ల పట్టణం 22వ వార్డు పెద్దబోనాలలో సన్నబియ్యం పంపిణీ చేసిన వెలుమల స్వరూప తిరుపతి రెడ్డి మార్కెట్ చైర్మెన్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ 22వ వార్డ్ అధ్యక్షులు భైరగోని రమేష్ గౌడ్, పంగ బాబు,పంగ లక్ష్మణ్, కొలపురి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీని పరిశీలించడం బిజెపి బృందం

**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**



నేరేడుచర్ల పట్టణంలోని పలు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ చేసే విధానాన్నిబిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణ బిజెపి నాయకులు , కార్యకర్తలు అభిమానులు పట్టణంలోని పలు రేషన్ షాపులను ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసే సమయంలో వెళ్ళి పరిశీలించి అన్ని రేషన్ షాపుల వద్ద కేంద్ర ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం మోడీ గారి ఫ్లెక్సీని , తగిన సైజులో ప్రజలకు కనపడేలా పెట్టాలని లేకపోతే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా ప్రతి వ్యక్తి తీసుకునే 6 కేజీల సన్న బియ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కేవలం 1 కేజీ మాత్రమేనని, కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం 5 కేజీలు సన్నబియ్యం ఇస్తున్నదని, డబ్బు రూపంలో చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వం వాటా కేజీకి కేవలం 10 రూపాయిలు మాత్రమేనని, అదే కేంద్ర ప్రభుత్వం అయితే ఒక కేజీకి 40 రూపాయలు ఇస్తున్నదని కనుక ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని, కాంగ్రెస్ పార్టీ చెప్పే అబద్దాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని త్వరలో రాబోవు సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్ళకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని, నియోజక వర్గంలో ఉన్న ప్రతి బిజెపి బూత్ అధ్యక్షులు ప్రతి రేషన్ షాపుకి వెళ్లి ఒక వ్యక్తికి ఇచ్చే 6 కేజీల బియ్యం లో కేంద్రం ఇస్తున్న 5 కేజీల గురించి ప్రజలకి తెలిసేలా కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.

# నిర్మల్ బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం



**నిర్మల్, ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్, ప్రతినిధి)**
ఆర్టీసీ నిర్మల్ బస్ స్టేషన్ లో సత్యసాయి ట్రస్ట్ సౌజన్యంతో వేసవి కాలం లో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు డిపోమేనేజర్ కే.పండరి తెలిపారు.ప్రయాణికులు చల్లని నీటిని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.ప్రయాణికుల కొరకు సేవా దృక్పథంతో సత్యసాయి ట్రస్టు వారు ఈ కార్యాన్ని నిర్వహిస్తున్నందుకు వారిని డిపోమేనేజర్ అభినందించారు.కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్,స్టేషన్ మేనేజర్ ఏ. ఆర్.రెడ్డి కంట్రోలర్లు సత్యసాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు విజయవంతం చేస్తాం



**నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 2,ప్రజాదర్బార్:**
రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు విజయవంతం చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు అన్నారు. బుధవారం మద్నూర్ మండల కేంద్రంలోని ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డా" బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు రాజ్యాంగ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. మారుమూల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సలబత్ పూర్ హనుమాన్ ఆలయం చైర్మన్ రాంపటేల్,పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ పటేల్,నాయకులు హన్మండ్లు స్వామి,ప్రజ్ఞా కుమార్,కుషాల్ కుమార్,బండి గోపి,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘం కార్యదర్శి సాంబ అరెస్టును ఖండించండి

**ప్రభుత్వ భూములు బడ కార్పొరేట్ శక్తుల కోసం అమ్ముకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా..?**

**రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేసిన పిడిఎస్‌యు నాయకులకు వెంటనే విడుదల చేయాలి**

**పి వై ఎల్ ఖమ్మం జిల్లా నాయకులు భూక్య శివ నాయక్**

**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ ఏప్రిల్ 2**
హైదరాబాద్ లోని హెచ్ సి యు యూనివర్సిటీ చెందిన ప్రభుత్వ భూముల్ని అమ్ముకోవడాన్నీ నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ ఖమ్మం జిల్లా నాయకులు శివ నాయక్ తీవ్రంగా ఖండించారు. బుధవారం కారేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అరెస్టు అయిన పిడిఎస్ నేతల్ని తక్షణమే విడుదల చేయాలని హెచ్ సి యు భూముల్ని వేలం వెంటనే ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రతకు పెద్దపీట

**కాంగ్రెస్ నాయకులు గున్నేళ్ళ శ్రీనివాస్**

**వెల్దండ ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్):**
రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆహార భద్రత కు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ నాయకులు గున్నేళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాచూర్ గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని శ్రీనివాస్ ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ..రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.ఇందులో భాగంగా పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నార ని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య కాంగ్రెస్ యువ నాయకుడు గుత్తి చంద్రశేఖర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# పేలుడు పదార్థాలు, పేల్చే పద్ధతులపై అవగాహన

## రెండు రోజుల సాంకేతికత మార్పిడి కార్యక్రమంలో వక్తలుగా పరిశ్రమ-విద్యా నిపుణులు

**పటాన్ చెరు, ఏప్రిల్ 2, ప్రజాదర్బార్:**
గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'గనులు-క్వారీ పరిశ్రమ కోసం మౌలిక సదుపాయాలు, పేలుడు పదార్థాలు, పేల్చే పద్ధతుల'పై మే 9-10 తేదీలలో రెండు రోజుల సాంకేతికత మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పేలుడు సాంకేతికతలో పురోగతులు, ఉత్తమ పద్ధతులను అన్వేషించడానికి పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు, నిపుణులను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ప్రాజెక్టు మేనేజర్లు, బ్లాస్టింగ్ ఇంజనీర్లు, నియంత్రణ సంస్థలు, అమలు చేసే ఏజెన్సీలు, తవ్వకం కాంట్రాక్టర్లు, పేలుడు పదార్థాల తయారీదారులు, ఇన్ స్ట్రుమెంటేషన్ నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధకులు తదితరులు జ్ఞానాన్ని మార్పిడి చేసుకోవడానికి, అనుభవాలను పంచుకోవడానికి, భారతీయ పరిశ్రమలో బ్లాస్టింగ్ టెక్నిక్ లను మెరుగుపరచడంపై వ్యూహరచన చేయడానికి ఒక ప్రత్యేక వేదికగా ఈ కార్యక్రమం తోడ్పడనుందన్నారు. బ్లాస్ట్ డిజైన్, ఫలితాలలో భూగర్భ శాస్త్రం పాత్రబీ పేలుడు పదార్థాలు, ప్రారంభ పరికరాలలో పురోగతిబీ ఉపరితరం-భూగర్భ తవ్వకాల కోసం బ్లాస్ట్ డిజైన్‌బీ బ్లాస్ట్ ఫలితాల అంచనాబీ బ్లాస్టింగ్-ఉపశమన వ్యూహాల యొక్క పర్యావరణ ప్రభావాలుబీ బ్లాస్ట్ నష్టం-ముందస్తు అంచనా-నియంత్రణ చర్యలుబీ నీటి కింద బ్లాస్టింగ్ టెక్నాలజీబీ పట్టణ వాతావరణంలో బ్లాస్టింగ్ పద్ధతులు అనే అంశాలపై ఈ నిపుణుల మార్గదర్శనం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత నిపుణులు రిసోర్స్ పర్సన్లుగా పాల్గొంటారని, వారిలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వేదాల రామ శాస్త్రిబీ బెంగళూరులోని జాతీయ రాక్ మెకానిక్స్ సంస్థ పూర్వ డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. వెంకటేష్‌బీ ఎన్ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ సింగం జయంతుబీ వారణాసిలోని ఐఐటీ-



బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంజయ్ శర్మబీ నాగపూర్ లోని సీఎస్ఐఆర్-మైనింగ్-ఇంధన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాములుబీ నాగపూర్ విశ్వేశ్వరయ్య ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఎన్.ఆర్. థోటే తదితరులు పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గనులు, క్వారీ పరిశ్రమలలో అత్యాధునిక పరిణామాలపై లోతైన అవగాహన పొందడానికి, బ్లాస్టింగ్ టెక్నాలజీ ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఒక విలువైన అవకాశంగా అభివర్ణించారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు, ఇతర వివరాల కోసం డాక్టర్ జి. జ్యోతికుమారిని 97019 28209ను సంప్రదించాలని, jganta@gitam.edu కు ఈ-మెయిల్ చేయాలని, లేదా వెబ్ లింక్ https://forms.gle/bcdoyFpJfNLLgj9G6. ను సందర్శించాలని సూచించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి మరువలేనిది

## జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్




**నిర్మల్, ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్, ప్రతినిధి)**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి మరువలేనిదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ దొరలు, భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేఖంగా పోరాడిన గొప్ప యోధుడని కీర్తించారు. చివరి శ్వాస వరకు అణగారిన వర్గాల పక్షాన పోరాడిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని అన్నారు. ఇటువంటి గొప్ప యోధుల జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పోరాట యోధుల చరిత్రను నేటి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అనంతరం వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శంకర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, కుల సంఘాల నాయకులు అమరవేని నర్సా గౌడ్, అనుముల భాస్కర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ 312వ వర్ధంతి వేడుకలు

# ఆమనగల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

**ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రజా దర్బార్**
ఆమనగల్ పట్టణంలో వెలిసిన కాటమరాజు దేవాలయ సమీపంలో ప్రత్యేకంగా నిర్మించిన సర్వాయి పెల్లి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ఆ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గంగా రవి మరియు అధ్యక్షులు చుక్క అల్లాజి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్ళు మన భారత ప్రజలను బానిసలుగా చేసుకొని ఎన్నో రకాలుగా హింసించడం వలన ఆనాడే నిమ్మ జాతులను బడుగు బలహీన వర్గాల ప్రజలను వారి హక్కులకు భంగం కాకుండా బ్రిటిష్ వాళ్ళను ఎదిరించి పోరాడినటువంటి మహానాయకుడు సర్వాయి పాపన్న గౌడ్ ఒకరని ఆనాడే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమైనటువంటి విప్లవ భావాలు ఉన్నటువంటి ప్రజాస్వామ్య పద్ధతులను అవలంబించినటువంటి మహా నాయకుడు అని వారు కొనియాడారు అదేవిధంగా అందరూ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో మన భారత జాతి ఇలా ఉండాలని అన్యాయాన్ని ఎదుర్కోవాలని ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలకు హితం ఆనాడే ప్రజలకు ధైర్యం చెప్పినటువంటి మహానాయకుడు సర్వాయిపల్లి పాపన్న గౌడ్ ఒకరని వారు కొనియాడారు కార్యక్రమంలో సర్వేపల్లి అప్పన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు తాలూకా నాయకులు గంగా రవి తాలూకా జిల్లా నాయకులు



చుక్కాలాజి కావున ప్రజెంట్ గజ్జి వెంకటయ్య గౌడ్ మరియు నరసింహ గౌడ్ గజ్జె రాఘవేందర్ గౌడ్ శివ వెంకటయ్య అంజి సాయి ముఖ్య గౌడ సంఘ నాయకులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డివిజన్ ప్రజలకు మెరుగైన సేవలందిస్తాం

## కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు, ఏప్రిల్ 2, ప్రజాదర్బార్:**
వేసవికాలంలో డివిజన్ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా మెరుగైన సేవలు అందిస్తామని పటాన్ చెరు డివిజన్ కార్పొరేషన్ మెట్టు కుమార్ యాదవ్ భరోసా



కల్పించారు. డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య, మిషన్ భగీరథ మంచినీటి సరఫరా సక్రమంగా జరగడంలేదని గుర్తించిన కార్పొరేటర్ బుధవారం జిహెచ్ఎంసి అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి పర్యటించారు. శ్రీనగర్ కాలనీ పరిధిలోని అమేదా హాస్పిటల్ నుండి పద్మావతి అపార్ట్మెంట్ వరకు డ్రైనేజీలో పేరుకుపోయిన చిత్తాచెదారాన్ని తొలగించి, సమస్యను పరిష్కరింపజేశారు. మిషన్ భగీరథ త్రాగు నీరు సరిగా రావడం లేదని కాలనీవాసులు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తీసుకువచ్చారు. మిషన్ భగీరథ మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ మరియు ఎస్బి సిబ్బందిని ఆదేశించారు.

# బాధిత కుటుంబానికి ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం

**మాడుగుల ఏప్రిల్ 2( ప్రజా దర్బార్)**
మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామంలో ఇటీవల పల్లేటి భాగ్యమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గోలి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు. మాజీ వార్డ్ సభ్యులు పులికంటి మహేష్, పల్లెటి చంద్రయ్య ద్వారా (పల్లెటి భాగ్యమ్మ )కుమారుడు పల్లెటి కుమార్ కు 10,000 (పదివేల రూపాయలు ) ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బిర్ఎస్ నాయకులు బరిగెల శివ, పల్లెటి జంగయ్య,సాయికృష్ణ, శ్రీశైలం, పల్లెటి లింగం, పల్లెటి పెద్దయ్య,పోలె నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడమే లక్ష్యం

## మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



**ప్రజాదర్బార్ (నర్సంపేట)02 ఏప్రిల్ :** తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. బుధవారం నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలలో గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డిఓ ఉమారాణి పాల్గొని నిరుపేద రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**చెన్నారావుపేట మండలం-లింగాపురం గ్రామం**

చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామంలో చౌక ధరల దుకాణం నందు సన్న బియ్యం పంపిణి పథకాన్ని మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డిఓ ఉమారాణి లు ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలకిషన్, మండల రెవిన్యూ అధికారి పిఎస్ ఫణికుమార్, ఎంపీడీఓ నల్ల శ్రీవాణి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, మచ్చిక కుమారస్వామి, పురం రాంబాబు, మాజీ సర్పంచులు మందాటి కుమారస్వామి, అమిరెడ్డి శంకరయ్య, రాజబోయిన దూడయ్య, రమేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రషీద్, రాగిరి కమలాకర్, కామగోని సూరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండి మండలం**

దుగ్గొండి మండలంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమారాణి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ధంజా నాయక్, లింగ రామారావు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**నల్లబెల్లి మండలంలో**

నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమారాణి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణ. ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, మండల నాయకులు శివారెడ్డి మహేష్, కృష్ణ, రాజిరెడ్డి, మునిందర్ గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ముగ్దంపురం గ్రామం**

ముగ్దంపురం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపూర్ మండలం**

ఖానాపూర్ మండలం ధర్మారావుపేట, రాగంపేట గ్రామలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమారాణి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రభుత్వ అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏడ్ల జగన్ మోహన్ రెడ్డి, మండల నాయకులు వల్లే శ్రీనివాస్, కోరే రాములు, నాంచారి కుమార్ గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ శాతం మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల, అణగారిన దళిత, గిరిజన, మైనారిటీ ప్రజలకు మూడు పూటలా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో పేదలను పట్టించుకోలేదని ప్రతి పేదవానికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ కార్డుల మంజూరి విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను గాలికి వదిలేసిందని విమర్శించారు. అది గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు అందించాలని నిర్ణయం తీసుకుందని త్వరలోనే అందరికీ రేషన్ కార్డుల పంపిణి జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల గురించి ఆలోచిస్తుందని మరోసారి రుజువైందని చెప్పారు. అనంతరం ఆర్డీవో ఉమారాణి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఆలోచన చేసి పేదవాడి కడుపు నింపేందుకు ఈ పథకం తీసుకొచ్చారని పేదలందరు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## బడుగు,బలహీన వర్గాల ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



**దండేపల్లి, ఏప్రిల్ 2 (ప్రజా దర్బార్):** బడుగు,బలహిన వర్గాల ప్రతిక సర్దార్ సర్వాయి పాపన్న గౌడని దండేపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడు బండి రవి గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలను మండల గౌడ సంఘం అధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ బడుగు, బలహీనవర్గాలను ఏకం చేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో, ఆయుధసంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి, బడుగు బలహీ నర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు పుల్ల లక్ష్మీ నారా యణ గౌడ్, ఉపాధ్యక్షుడు పోడేటి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బోమ్మగోని రమేష్ గౌడ్, దండేపల్లి గ్రామ అధ్యక్షుడు తాళ్ళ కుమారస్వామి గౌడ్, గౌరవ సలహాదారుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మాజీ సర్పంచ్ గాజుల లక్ష్మీ నారాయణ గౌడ్, నాయకులు గాజుల సత్యగౌడ్, తిరుపతి గౌడ్, చంద్రగౌడ్, మల్లగౌడ్ పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో భయపడేది లేదు...



**ఎల్లారెడ్డిపేట :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములను కాపాడేందుకే అక్రమ అరెస్టులకు నిర్బంధాలకు ప్రభుత్వం పాల్పడుతుందని ఎల్లారెడ్డిపేట మండల బిజెపి మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ బుధవారం రోజున అసెంబ్లీ ముట్ట డిని చేయడానికి వెళుతుండగా మార్గమధ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ తో పాటుగా మండల అధ్యక్షురాలను హైదరాబాదులోని రామ్ గోపాల్ పేట పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో వారిని నిర్బం ధించారు. ఈ అరెస్టులు కాంగ్రెస్ నియంతృ త్వపాలనకు పరాకాష్టగా ఉంటుం దన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (HCU) పరిసర ప్రాంతాల్లో వందలాది చెట్లు నరికివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయాన్ని ప్రశ్నించేందుకు పూనుకున్న బీజేపీ మహిళా మోర్చా నాయకు రాలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకు శత్వానికి నిదర్శనంగా ఉంటుం దన్నారు. చెట్ల నరికివేత, పర్యావరణాన్ని నాశనం చేస్తూ, ప్రశ్నించేవారిని అక్రమంగా అరెస్టు చేస్తున్న కాంగ్రెస్ వైఖరి ఎమర్జెన్సీని తలపిస్తుందని మీడియాతో తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ ప్రధాన కార్యదర్శి కర్నే హరీష, పట్టణ అధ్యక్షురాలు వైశాలి, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షు రాలు దాసరి పూర్ణిమ ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం

**జయశంకర్ ప్రజాదర్బార్ ప్రాతినిది ఏప్రిల్ 2 :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు బహుజనులకు ఆదర్శ మార్గాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ అన్నారు. బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో బహుజనుల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయ సాధనకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 2 న జరుగు ఆయన వర్ధంతి వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన మహోన్నత జీవన ప్రయాణాన్ని, పోరాట స్ఫూర్తిని స్మరిం చుకునే సందర్భంలో బహుజనులు అందరు పాలుపంచుకోవాలని కోరారు. అంతే కాక 1650లో జనగామ జిల్లా రఘునాథపల్లిలోని ఖిలాషాపూర్ గ్రామంలో గౌడ వంశంలో పుట్టిన ఈ ధీరుడు, సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. చిన్ననాటి నుండే అన్యాయాలపై తిరుగు బాటు భావాన్ని పెంపొందించుకుని, బహుజన సమాజంపై జరిగిన అన్యా యాలు, అణచివేతలు చూసి పోరాటం చేసే సంకల్పాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. 1675లో ప్రథమంగా 12 మంది సహచరులతో కలిసి తిరుగుబాటు సాగించగా, అతని న్యాయపరమైన పోరాటానికి మద్దతు పెరిగి, వేలాది మంది ఆయనను అనుసరించారని తెలియజేశారు. ఇటువంటి ధైర్యశాలి, బహుజనుల పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని, అందరు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రభాకర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి కంకటి రాజవీరు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్, గట్టు రవీందిర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ముంజాల రవీందర్, పానుగంటి శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా నాయకులు కొండపాక సాంబయ్య, తాటి అశోక్, పులి వేణు, పెరుమాండ్ల తిరుపతి, ముత్యాల రాజబాబు, గండి చిరంజీవి, పాలకుర్తి మధు, జగన్, పంజాల నగేష్, శ్రీధర్, ఏరుకొండ విజేందర్, గుర్రం సంపత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జైబాపు,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర ప్రారంభం



**దండేపల్లి, ఏప్రిల్ 2(ప్రజా దర్బార్) :** కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర బుధవారం దండేపల్లి మండలం రాజుగూడ గ్రామంలో లక్సెటిపేట మార్కెట్ కమిటి చైర్మన్ దాసరి ప్రేంచంద్, కార్యక్రమ సమన్వయకర్త రామగిరి బాణేష్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ముందుగా స్థానిక హనుమాన్ మందిర్ లో పూజ చేసి పాదయాత్ర ప్రారంభం చేశారు. అనంతరం రాజుగూడ నుండి డప్పు చప్పుళ్లతో, భారీగా జనంతో ర్యాలిగా వచ్చి తాళ్లపేటలోని అంబేద్కర్, కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి, పాదయాత్ర ను నాగసముద్రం, మాకులపేట మీదుగా లింగాపూర్ లో ముగించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘన నివాళి



**దండేపల్లి, ఏప్రిల్ 2(ప్రజా దర్బార్) :** దండేపల్లి మండలం వెల్గనూర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన ఉపాధ్యాయురాలు రమాబిందుకు బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలు కొనియాడుతూ ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రజని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారులను కంకర పరిచి వదిలేయడంతో దుమ్ము, దూళి



**అలంపూర్ ఏప్రిల్ 2 ( ప్రజా దర్బార్):** అలంపూర్ నియోజకవర్గం వోద్దేపల్లి మండలంలోని శాంతినగర్ నుండి రాజోలి వెళ్లే రహదారుల్లో కంకర పరిచి వదిలి వేయడంతో ఆ రోడ్డు ప్రక్కన ఉన్న గృహస్తులు, దుకాణాదారులు దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో వివాహం కావలసిన యువకుడు దుమ్ము ధూళితో అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యాడు. దుమ్ము ధూళితో ఉదయం ,సాయంత్రం స్థానిక పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం నీరు కూడా పట్టకుండా ఉండడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా.. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వెంటనే.. కంకర పరిచి వదిలేసిన రహదారులలో తారు రోడ్డు వేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నూతన ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం



**యాదాద్రి(బీబీనగర్) ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్) :** బీబీనగర్ మండల పరిధిలోని మక్తానంతారం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి తన సొంత నిధుల నుండి లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు గురువారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి, మక్తానంతరం, మాజీ సర్పంచ్ పసులాది శ్రీనివాస్, బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ నరేందర్ నాయక్, రాగి జగదీష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలుపుల శ్రీశైలం, పెంటయ్య వెంకటేష్, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పది పరీక్షలు




**దండేపల్లి, ఏప్రిల్ 2(ప్రజా దర్బార్) :**
దండేపల్లి, లింగాపూర్ మోడల్ పాఠశాల లో మార్చి 21 న ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు బుధవారంతో ముగిశాయి. పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఉత్సాహంగా,ఉల్లాసంగా తోటి స్నేహితులతో గడిపారు. మళ్ళీ ఇంటర్ తరగతులు ప్రారంభంలో కలుద్దాం అంటూ వీడ్కోలు పలికారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన పెండెం రామానంద్




**ప్రజాదర్బార్ (నర్సంపేట)02 ఏప్రిల్ :**
నర్సంపేట పట్టణంలోని వడ్డెర కాలనీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు వెంకట్ స్వామి, 16వ వార్డు టిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ భర్త వేల్పుగొండ రాజు, నర్సంపేట ప్రముఖ వ్యాపారి మల్లాది శ్యాంసుందర్ రెడ్డి లు అనారోగ్యంతో మరణించగా వారే భౌతిక కాయాలకు పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ పరమర్శించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ములుకల సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దూడేల సాంబయ్య, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరుగు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, మాజీ వార్డ్ మెంబర్ గాజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల చరణ్ గౌడ్, బీరం భరత్ రెడ్డి, 16వ వార్డు ఇంచార్జ్ బాణాల శ్రీనివాస్, 9వ వార్డు అధ్యక్షుడు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 23వ వార్డు అధ్యక్షుడు పెద్దపల్లి శ్రీనివాస్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, ఓర్సు సాంబయ్య, ఓర్సు శ్రీనివాస్, గోపు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ భూముల వేలాన్ని వెంటనే నిలిపి వేయాలి..!

**జూలూరుపాడు ఏప్రిల్ 02(ప్రజాదర్బార్) :**
ప్రభుత్వ ఆదాయం కోసం విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేయవద్దని, హెచ్‌సీయూ ప్రతిష్టను దెబ్బ తీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, ప్రభుత్వ తీరుపై లివైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు గారులి ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్సీయూ భూములను అమ్మాలని అనుకోవడం దుర్మార్గమైన చర్యయని, భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. వర్సిటీ ప్రాంగణంలో జేసీబీలతో చెట్లను కూల్చివేసి నేలను చదును చేసేందుకు పాల్పడ్డారని, అడ్డువచ్చిన విద్యార్థులపై ఇష్టారాజ్యంగా దాడులు చేయడంపై దారుణమన్నారు. వేలం వేయాలనే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని లేదంటే పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

# ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే..!!



**జూలూరుపాడు ఏప్రిల్ 02(ప్రజాదర్బార్)**
మండలపరిధిలోని జూలూరుపాడు మాచినిపేటలోని ప్రభుత్వ చౌక దుకాణంలో ప్రజా ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ఉచిత సన్నాబియ్యం పథకాన్ని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్బంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా స్వయంగా సన్నబియ్యని పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రేషన్ డీలర్తో మాట్లాడుతు ప్రజా పంపిణి వ్యవస్థ (పిడిఎస్)కు ఎంత బియ్యం వస్తుంది, ఎంత నిల్వ ఉంటుందని అడిగి తెలుసుకున్నారు . ప్రతి నెల కార్డు దారులకు ఎంత సరఫరా చేస్తున్నారని ఆరాతీశారు.త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి స్థానిక ముఖ్య నాయకులు, మండల నాయకులు, మల్లెల నాగేశ్వరరావు, సపవట్ నరేష్ ,దారావత్ రాంబాబు, దొండపాటి శ్రీనివాసరావు (వాసు), వేల్పుల నరసింహారావు, జగన్, గోపి, మెంతుల కృష్ణ, సతీష్, మిరియాల కిరణ్ కుమార్, వందనపు సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, రాంబాబు, గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**గద్వాల జిల్లా ప్రతినిధి 2 ఏప్రిల్( ప్రజా దర్బార్ ):**
పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ నేడు గద్వాల జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ కానుకగా పేద ప్రజల కోసం ఉగాది నాడు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. నేటి నుండి ప్రతి నియోజకవర్గ%శీ%లో ఎమ్మెల్యేలు, అధికారులచే రేషన్ షాపు నందు సన్నబియ్యంపంపిణీనిర్వహించారు. ఇందులో భాగంగా గద్వాల పట్టణంలో 35, 26 వార్డ్ లో రేషన్ షాప్ నందు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు.ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్,నాయకులు, కార్యకర్తలు,రేషన్ డీలర్లు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా పేద ప్రజలకు సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గతంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు పేద ప్రజల ఆకలిని తీర్చాలని ప్రతి ఒక్కరూ పేదవారు కూడా కడుపునిండా అన్నం తినాలని దూర దృష్టితో ఆలోచించి రేషన్ షాపు ద్వారా రెండు రూపాయలకే బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. పేద ప్రజల ఆకలి తీర్చడానికి ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయానికి ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన వారు కూడా అదేవిధంగా పేద ప్రజలకు బియ్యమును పంపిణీ చేయడం జరిగింది. కానీ నేడు ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం నేతృత్వంలో దేశంలో ఎక్కడలేని విధంగా చారిత్రాత్మకమైన విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద కడుపునిండ అన్నం తిని ఆరోగ్యంగా జీవించాలని ప్రభుత్వమే రైతుల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేసి బియ్యముగా తయారుచేసి రేషన్ షాపుల ద్వారా





రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపు నందు ఉన్న షాపు నందు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు. మార్కెట్లో సన్న బియ్యం కొనాలంటే కిలో 40 రూపాయలు ప్రభుత్వం ఎంత కష్టమైనా పేద ప్రజల ఆకలి తీర్చాలన్న ముఖ్య ఉద్దేశంతో ఉచితంగా అందించడం జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ ఈ విషయాన్ని గ్రహించి ఈ బియ్యాన్ని మీ కుటుంబ సభ్యులతో సద్వినియోగం చేసుకోవాలి విక్రయ దారులకు బియ్యము బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడం వల్ల ప్రభుత్వ ధనాన్ని వృధా చేసినవారు అవుతారు అన్నం పరబ్రహ్మ స్వరూపం కాబట్టి ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు త్వరలోనే ప్రజలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల ఆకలి తీర్చాలన్న దృష్టిలో ఉంచుకొని ఉగాది పండుగ కానుకగా సీఎం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేటి నుంచి ప్రతి జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రజల్లోకు అందుబాటులో తీసుకురావడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్క పేదవారికి ఉచితంగా సన్న బియ్యం రేషన్ షాపులో పంపిణీ చేయడం జరుగుతుంది.ప్రజలందరూ ఈ బియ్యం రేషన్ షాపు ద్వారా తీసుకువెళ్లి మీ కుటుంబ సభ్యులు ఉపయోగించుకోవాలి దీనిని తప్పు దారిని పట్టించే విధంగా బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు చేయరాదు అని సూచించారు. ప్రభుత్వం పేద ప్రజల ఉద్దేశిం చుకుని ఎంత కష్టమైనా పేద ప్రజల ఆకలి తీర్చాలని ముఖ్య లక్ష్యంతో ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పోరాట స్ఫూర్తితో ముందుకు నడుద్దాం

**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 2 :**
దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన గాంధీ నెహ్రూ పోరాటాల పటిమతో ముందుకు సాగుదామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. గణపురం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చెల్పూర్ గ్రామపంచాయతీ నుండి రెండు కిలోమీటర్లు మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహిస్తూ, మహాత్మా గాంధీ,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ప్రతిజ్ఞ చేస్తూ జై బాపు,జై భీమ్,జై సంవిధన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలు, దేవుళ్ళ పేరుతో హిందూ, ముస్లిం , క్రిస్టియన్ ప్రజల మధ్య చిచ్చుపెట్టి హిందువుల ఓట్లు దండుకో వాలని మూర?పు ఆలోచనను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. నియోజకవర్గంలో దేవాలయాల పునరుద్ధరణ చేస్తున్నామని అన్నారు. అన్ని మతాచారాలను పండుగలను, మనోభావాలను ఆచరించి నడుచుకునేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, గాంధీ పోరాటాన్ని , నెహ్రూ కుటుంబం త్యాగాలను నెమరు వేసుకుంటూ ప్రతి గడపకు వివరిస్తామన్నారు. రాబోయే రోజుల్లో నెహ్రూ కుటుంబాన్ని కాపాడుకునేందుకు, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు ప్రతి వర్గం, ప్రతి యువకుడు, ప్రతి కార్యకర్త నడుంబిగించి యుద్ధ సైనికుల్లాగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కార్యకర్త ప్రజా ప్రతినిధులు జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని వివరించేందుకు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, చెల్పూర్ పీఏసీఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి నాయకులు మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య మాజీ ఎంపీపీ పాంతకాని. సమ్మయ్య విడిదనేని అశోక్, పొన్నగంటి మలహర్రావు, మోకిరాల తిరుపతిరావు, కొత్త వెంకన్న, ఎండి చోటే మియా కాలువ రాంరెడ్డి, సాయి రెడ్డి అడ్డూరి శ్రీధర్ రావు, వెంపటి భువన సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నిర్మల్, ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్, ప్రతినిధి)**
పదవ తరగతి పరీక్షల చివరి రోజైన బుధవారం మామడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా పరీక్షలు జరగాలన్నారు.కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి పరుశురాం, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు , సిబ్బంది ఉన్నారు.

# హెచ్సియు విద్యార్థులపై సర్కార్ నిర్బంధ ఖండను ఆపాలి



**జూలూరుపాడు ఏప్రిల్ 02(ప్రజాదర్బార్) :**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్సియు విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధకాండను వ్యతిరేకిస్తూ ఈరోజు జూలూరుపాడు ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జూలూరుపాడు మండల కార్యదర్శి యాస నరేష్ మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీలో దాదాపు 400 ఎకరాలు పచ్చని అడవిని నాశనం చేయొద్దని భూమిని వేలం వేసి బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు దారదత్తం చేయొద్దని యూనివర్సిటీ భూమిని కాపాడాలని శాంతియుతంగా నిరసనకు చేస్తున్నా విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి అక్రమ కేసులు పెట్టడం సరి అయిన ఆలోచన కాదని ప్రభుత్వం తీరుపై ఆయన మండిపడ్డారు విద్యార్థుల ఆందోళన తీవ్రతరం ఉద్యమంతో అటుడుగుతున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎస్సీయూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలనని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని ఆయన అన్నారు అధికారం ఉందని పోలీసులతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం వారిపై లాఠీ ఛార్జ్ చేసినంత మాత్రాన యూనివర్సిటీ విద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరు ప్రభుత్వ భూమిని ప్రభుత్వ రంగాన్ని కాపాడవలసిన మీరు ప్రైవేట్ వ్యక్తులకు బడా బూర్జువశక్తులకు కొమ్ముకా స్తున్నారు అని ఆయన అన్నారు ఇదేనా మీరు చెప్పిన ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం ప్రజల కొరకు మీరు చేస్తున్న నిర్బందాలు ప్రజలను ఇబ్బంది లకు గురి చేయడం తప్ప మరొకటి కాదని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలసిం చుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూమిని కాపాడాలని తక్షణమే అక్కడ ఉద్యమం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి నిలిపివేస్తూ అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన అన్నారు అంతేకాకుండా నిన్న యూని వర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఉద్యమం చేస్తున్న విద్యార్థులను పరామర్శి ంచడం కోసం వెళ్లిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టు కూడా ఖండిస్తున్నామని అన్నారు భవిష్యత్తులో ప్రజల తరఫున విద్యార్థుల తరఫున ఉద్యమ కార్యరూపాన్ని నిర్మిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వి చందర్ రావు మండలనాయకులు గార్లపాటి వెంకట్ పెరుమళ్ళవెంకటేశ్వర్లు జెల్లిక రాధాకృష్ణ ఆనుగంటి సత్యనారాయణ గడిదేశి కనకరత్నం బోడ అబిమిత్ర బొల్లు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..!!

**జూలూరుపాడు ఏప్రిల్ 02(ప్రజాదర్బార్)**
మండలంలోని పలు గ్రామాల భవన నిర్మాణ కార్మికులకు బుధవారం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో ప్రమాదాలకు గురైన కార్మికులకు పుట్టకోట గ్రామానికి, కోర్స కృష్ణ, వెంగ న్నపాలెం గ్రామానికి చెందిన మోటపోతుల కృష్ణ, బోర చిరంజీవి కు ఆర్థిక సహాయం అందజేశారు, ఈ సందర్భంగా బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సిలివేరి నరసింహారావు మాట్లాడుతూ కార్మికులకు ఎల్లప్పుడూ ఏఐటీయూసీ అండగా ఉంటుందని తెలిపారు, యూనియన్ నాయకులు, బల్గూరి నరసింహారావు, గుడిమెట్ల సీతయ్య, చింతపట్ల కృష్ణ, ఎస్కే కరిముల్లా, పూరేటి సత్యనారాయణ, వేముల నరసింహారావు, పోగుల వెంకటేష్, దర్శనాల వెంకటి, బట్టు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి



**కొత్తూరు ,ఏప్రిల్ 02 (ప్రజా దర్బార్) :**

కలియుగ ప్రత్యేక్ష దైవమైన అయ్యప్ప ఆశీస్సులతో సమస్త ప్రజలు సుఖ,సంతోషలు ,ఆయు ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని నందిగామ మాజీ సర్పంచ్ ఎదిరే వెంకటయ్య గౌడ్ అకాక్షిం చారు. నందిగామ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయ పునర్ నిర్మాణంలో భాగంగా అయ్యప్ప ఆలయ అభివృద్ధి కోసం బుధవారం నందిగామ మాజీ సర్పంచ్ ఎదిరే వెంకటయ్య గౌడ్ కుటుంభ సభ్యులతో కలిసి అయ్యప్ప క్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ సన్నిధిలో శ్రీ శ్రీ గిరీషన్ సతీషన్ నాయర్ గురు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్ తనయుడు ఎదిరే శ్రీకాంత్ గౌడ్, గురు స్వామి గిరీషన్ నాయర్ తోపాటు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులను శాలువలతో సన్మానించి దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా సుమారు రూ.. 8 లక్షల రూపాయల విలువగల ఆలయ పై కప్పు ( డిజైన్ పెంకు ) ఏర్పాటుకు ముందు కొచ్చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎదిరే వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ఎంతో ప్రాచీనమైన మహిమగల దేవాల యం నందిగామ అయ్యప్ప ఆలయం అని అయ్యప్ప దేవాలయ పునర్ నిర్మాణానికి తాము భాగస్వాములు కావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. ఆరాధనలో, అత్యంత ప్రాముఖ్యత కలిగినవి అయ్యప్ప శరణు ఘోష మంత్రా లని ఆయన తెలిపారు. నిష్టతో, భక్తితో పఠించడం వల్ల కష్టాలు, భాధల నుంచి విముక్తి పొంది శాంతిగా, ధైరంగా ఉండగలు గుతారని తమ విశ్వాసం అన్నారు. అధర్మాని అణిచివేసి ధర్మాన్ని గెలిపించేందుకు కలియుగ అవతారం ఎత్తిన ప్రత్యక్ష దేవుడు అయ్యప్ప అని అన్నారు. ఆధ్యాత్మికతను అలవారుకొని మానవ ధర్మాన్ని,హిందూ సంస్కృతి సంప్రదా యలని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బంటారం సుదర్శన్ గౌడ్, దేపల్లె అశోక్ గౌడ్ , మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ , లక్ష్మయ్య యాదవ్ , మాజీ సర్పంచ్ వంకాయల రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు దేపల్లి కుమార్ స్వామి గౌడ్,కొమ్ము కృష్ణ , చంద్రపాల్ రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్ , బి. కృష్ణ యాదవ్ ,బి జంగయ్య గౌడ్ ,ప్రభాకర్ యాదవ్ ,మెక్కొండ ఆనంద్ గౌడ్ ,వెంకమ్మ గూడ మల్లేష్ గౌడ్,ధర్పల్లి రవి గౌడ్, వెంకట్ రాంరెడ్డి,బంట్రపు జంగయ్య గౌడ్, దేపల్లి కుమార్ గౌడ్,నాట్కో శ్రీనివాస్, ఈశ్వరయ్య స్వామి,ఎదిరే కుటుంబ సభ్యులు ఎదిరే అశోక్ గౌడ్ ,ఎదిరే శ్రీహరి ,ఎదిరే శ్రీధర్ గౌడ్ ,ఎదిరే వరుణ్ చంద్ర గౌడ్ ,గురు స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు ఆదర్శ మార్గాలు

**ఆసిఫాబాద్ : (ప్రజాదర్బార్ జిల్లా ప్రతినిధి) :**

తెలంగాణ బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ తెలంగాణ చరిత్రలో బహుజనుల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయ సాధనకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 2న జరుగు ఆయన వర్ధంతి వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన మహోన్నత జీవన ప్రయాణాన్ని, పోరాట స్ఫూర్తిని స్మరించుకునే అనుపమమైన సందర్భంలో బహుజనులు అందరు పాలుపంచు కోవాలని కోరారు. 1650లో జనగామ జిల్లా రఘునాథపల్లిలోని ఖిలాషాపూర్ గ్రామంలో గౌడ వంశంలో పుట్టిన ఈ ధీరుడు, సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశార న్నారు. చిన్ననాటి నుండే అన్యాయాలపై తిరుగుబాటు భావాన్ని పెంపొందించుకుని, బహుజన సమాజంపై జరిగిన అన్యా యాలు, అణచివేతలు చూసి పోరాటం చేసే సంకల్పాన్ని ఎంచుకోవడం జరిగిం దన్నారు. 1675లో ప్రథమంగా 12 మంది సహచరులతో కలిసి తిరుగుబాటు సాగించగా, అతని న్యాయపరమైన పోరాటా నికి మద్దతు పెరిగి, వేలాది మంది ఆయనను అనుసరించారని తెలియ జేశారు. ఇటువంటి ధైర్యశాలి, బహుజనుల పోరాట యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని, అందరు ఆయన స్ఫూర్తితో ముందుకు



సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డిపిఓ, బీసీ కార్పొరేషన్ ఈడీ, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గౌడ సంఘం ప్రెసిడెంట్ మోడెం సుదర్శన్ గౌడ్, గౌడ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎక్స్ ఎంపీపీ బొమ్మన బాలేశ్వర గౌడ్, బీసీ సంఘం ప్రెసిడెంట్ రూప్న రమేష్, గౌడ సంఘం మహిళా ప్రెసిడెంట్ అన్నపూర్ణ అరుణ మురళి గౌడ్, గురునాథం బాబు గౌడ్, రెబ్బెన గీతా సొసైటీ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కిష్ట గౌడ్, గౌడ సంఘం నాయకులు మోడీ చిరంజీవి గౌడ్, మడ్డి శ్రీనివాస్ గౌడ్, బొమ్మెన ప్రసాద్ గౌడ్ , బొమ్మిన రాము గౌడ్, రెబ్బెన గీతా సొసైటీ నాయకులు ఎం సుదర్శన్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

**కొత్తూరు,ఏప్రిల్ 02 (ప్రజా దర్బార్):**

ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు వరమని,రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని,దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకమని కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తూరు మున్సిపాలిటీ తిమ్మాపూర్ రైల్వే కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల నాయకులతో కలిసి చౌకదార దుకాణం లో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జండగూడెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి పేదవాని కడుపు నిండాలన్నది ప్రజాప్రభుత్వ ఆలోచన అన్నారు. రాష్ట్రంలో




నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరం లాంటిదని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ శాశ్వతంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు నీరాజనాలు పడుతున్నారని తెలిపారు.

**- పేదలకు అండగా ప్రభుత్వం - నెలకు 6 కిలోల సన్నబియ్యం.**

ఉచిత సన్నబియ్యం పథకం లక్షలాది పేద కుటుంబాలకు ఆశాజ్యోతి కలిగిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. ఈ పథకం అమలుతో పేదలు ఆకలితో బాధపడే పరిస్థితి ఉండదని, ఇది రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రజలు తమ కుటుంబాలకు ఊరట లభించిందని, ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, నాయకులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, ఏనుగు జనార్దన్ రెడ్డి,పెద్ద పురం కృష్ణయ్య, చింతకింది రాజేందర్ గౌడ్,కర్రోళ్ల సురేందర్, సిహెచ్, సురేష్,వన్నాడ శివ శంకర్ గౌడ్,పాశం కృష్ణ, కుమ్మరి శ్రీనివాస్,రేనట్ల దేవేందర్ గౌడ్, దశరథ్, చిలక మర్రి నర్సింలు, నాగరాజు గౌడ్, హనుమంతరావు తదిత రులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపు



## ఎల్ హెచ్ పిఎస్ కొత్తూరు మండల అధ్యక్షులు బాబురాజ్ నాయక్ అరెస్టు

**కొత్తూరు,ఏప్రిల్ 02 (ప్రజా దర్బార్):**

లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనుల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపునిచ్చిన నేపథ్యంలో కొత్తూరు మండల ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షుడు బాబురాజ్ నాయక్, డిప్యూటీ సర్పంచ్ వాల్య నాయక్ లను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. కొత్తూరు పోలీసులు బాబురాజ్ నాయక్ ను అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బాబురాజ్ నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను నొక్కడం కోసమే రేవంత్ రెడ్డి సర్కారు రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన నాయకులను అరెస్టు చేస్తుందని ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. అరెస్టు చేసిన లంబాడీలను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు స్వంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాత్లావత్ శ్రీను నాయక్ శంకర్ నాయక్, బావోజీ టాక్య నాయక్, శివరాం నాయక్, సుమన్ నాయక్, వినోద్ నాయక్ , నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.సి.యులో ఇంత గొడవ జరుగుతుంటే హైడ్రా నిద్ర పోతుందా?



**హైదరాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా దర్బార్) :**

గత కొద్ది రోజులుగా సెంట్రల్ యునివర్సిటీ కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలు కబ్జాకు గురి అవుతుంటే రాష్ట్రంలో చెరువులు కాపాడుతానని ప్రతిజ్ఞ బూనిన హైడ్రా రంగనాద్ ఏం చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుదాకర్ ప్రశ్నించారు. కోట్లాది రూపాయల విలువైన ఈ 400 ఎకరాలలో అడవితోపాటు 3 చెరువులు పీకాక్ లేక్, బఫెల్లో లేకే, క్రేన్ లేక్ లు వున్నాయని, అంటే ఈ నలుగు వందల ఎకరాలు బఫర్ జోన్ లోకి వస్తాయని, అంగుళం స్తలం కూడా బఫర్ జోన్ లో వుంటే వదలం అని చెప్పే రంగనాద్ ఏం చేస్తున్నారని డాక్టర్ దిడ్డి సుదాకర్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేసారు. అనేక రకాల జంతువులకు, పక్షులకు నిలయమైన ఈ భూములపై ప్రభుత్వం బెషజాలకు పోకుండా తక్షణం, హెచ్.సి.యు విద్యార్ధి సంఘాల నాయకులతోపాటు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయమై చర్చించి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు. కాంక్రీట్ నగరం గా మారిపోతున్న హైదరాబాద్ మహా నగరంలో ఆక్సిజన్ అందిస్తున్న పెద్ద పార్కును నష్ట పరచకుండా, ఇపుడు ప్రభుత్వం ప్రతిష్టాకరంగా ప్రకటించిన వేల ఎకరాలలో నిర్మించ దలచిన ఫ్యూచర్ సిటీలో ఈ ఐటి హబ్ నిర్మించాలని కోరారు. ప్రభుత్వం కాదని హెచ్.సి.యు భూములను ఆక్రమిస్తామని, నిర్మాణం చేస్తామని మొండి పట్టు పడితే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వుంటుంది అని డాక్టర్ దిడ్డి సుదాకర్ హెచ్చరించారు.

# దుంపెల్లి గూడెం సబ్ సెంటర్ ను తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ



**గోవిందరావు పేట,ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్):**

గోవిందరావు పేట మండల కేంద్రములో దుంపల్లి గూడెం సబ్ సెంటర్ ను డి ఎం హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ సెంటర్లో హాజరు పట్టిక, రిజిస్టర్లు తనిఖీ చేశారు. అలాగే అసంక్రమిత వ్యాధుల మీద రివ్యూ తీసుకున్నారు. అలాగే సబ్ సెంటర్ లోని సిబ్బందితో మాట్లాడుతూ వడదెబ్బ జాగ్రత్తలు ప్రజలకు తెలియజేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. పనికి ఆహార పథకంలో పనిచేసే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు వేసవి జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల ప్రధాన వైద్యాధికారి మరియు జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ పోరిక చంద్రకాంత్, ఏఎన్ఎం సరిత, ఆశాలు హాజరయ్యారు.

# సీతారాముల కళ్యాణోత్సవానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లికి ఆహ్వానం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 2, (ప్రజాదర్బార్):**

మల్కాజిగిరి ప్రశాంత్ నగర్ అభయాంజనే య స్వామి దేవాలయ సేవా సమితి ఆధ్వ ర్యంలో ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి హజరు కావాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుని బుధవారం నిర్వాహకులు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్ లక్ష్మీకాంతరెడ్డి, జీడి సంపత్ గౌడ్, మదన్ మోహన్, జోషి, మొలుగు శ్రీనివాస్, నారాయణ, వీణ అనిల్ కుమార్, ప్రశాంత్ కుమార్, బిందు రాజ్, చక్రవర్తి పంతులు, చందు తదితరులు పాల్గొన్నారు.


# సన్న బియ్యం పేదలకు వరం



**వెల్దండ: ఏప్రిల్ 2( ప్రజాదర్బార్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పేదలకు వరమని బైరాపూర్ కాంగ్రెస్ నాయకుడు తలారి నరసింహ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడాతూ. పేద వాడు కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల ఎల్లమ్మ సోయమ్మ జంగయ్య కృష్ణ లలితమ్మ మహిళలు శేఖర్ రాములమ్మ అండాలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడి జన్మదిన సందర్భంగా రక్తదానం




**ములుగు,ఏప్రిల్ 02(ప్రజాదర్బార్):**
రక్తదానం మహాదానమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.బుధవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘము.ములుగు జిల్లా అధ్యక్షుడు బట్ట మురళి కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి, మదర్ వాలంటరీ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ రక్తదానం మహాదానమని రక్తం దానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. రక్తదానం చేయడంలో అందరూ ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని కోరారు. రక్తం దొరకక ఎంతోమంది గర్భిణీ స్త్రీలు డెలివరీ సమయంలో ఇబ్బంది పడుతున్నారని వేసవి కాలంలో మరిన్ని క్యాంపులు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు పైడిమల్ల రాజేష్ తదిరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం - ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి, ఏప్రిల్02, ప్రజాదర్బార్:**
పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. రేషన్ బియ్యం ను డీలర్లు పక్కదోవ పట్టించవద్దని, రేషన్ కార్డుదారులు కూడా బియ్యాన్ని విక్రయించవద్దన్నారు. రేషన్ బియ్యం పంపిణీని నిరంతరం రెవిన్యూ సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా, జిసిసి మేనేజర్ ఎస్. నరసింహారావు, తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీవో రవీందర్ రావు, ఎంపీఓ గణేష్ గాంధీ, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఊకే శేఖర్ రావు, నాయకులు ఈది గణేష్, బోడ మంగీలాల్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలి




**టేకులపల్లి, ఏప్రిల్02, ప్రజాదర్బార్:**
కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని గొప్పలు చెప్పారని ఆచరణలో మాత్రం ఆరు గ్యారంటీలు అడ్రస్ లేకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని యూనివర్సిటీ భూములు వేలం వేయడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, కుంజ రమేష్, పూనెం స్వామి, చంద్రశేఖర్, దొడ్డ సంపత్ కుమార్, బుగ్గ రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు స్ఫూర్తిదాయకం

**టేకులపల్లి, ఏప్రిల్02, ప్రజాదర్బార్:**
టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం గౌడ్ సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం అధ్యక్షులు బుర్ర ధర్మయ్య గౌడ్, కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గూడు కూలగొట్టి గోసపెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**-పేదోడిపై అంత అత్యుత్సాహమెందుకు..**
**-కోర్టు ఆదేశాలుంటే చర్చలు జరపరా..?**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే, రామగుండం సిపి విచారణ జరిపించాలి..**
**-బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఫైర్..**



**జిల్లాప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్02 (ప్రజాదర్బార్):**
ఉగాది పండగరోజున పేద కుటుంబానికి చెందిన దేవరకొండ సత్యానారాయణ ఇంటిని పోలీసుల పహారాలో కూల్చివేయడాన్ని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లా డుతూ, సెలవుదినం నాడు కూల్చివేతలు చేయరాదని స్పష్టమైన నియమం ఉన్నప్పటికీ ఎలా కూల్చారని ప్రశ్నించారు. కూల్చే సమయంలో సంబంధిత మునిసిపల్ శాఖా అధికారులు ఉన్నారా అని నిలదీశారు. పోలీసులు ప్రొటెక్షన్ ఇవ్వాలని కూల్చివేత ఆదేశాల్లో ఎక్కడా పేర్కొనబడలేదని అలాంటి సందర్భంలో 50మందికి పైగా పోలీసులు కూల్చివేతలో ఎలా పాల్గొన్నారని మండిపడ్డారు. ఇది కుల, మతాలకు సంబందించిన అంశం కాదని, మానవతా కోణంలో సమస్యను పరిష్కరించవలసి ఉండేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇరువర్గాలతో మాట్లాడి, ఒప్పించి ఇంటికూల్చివేతను ఆపవలసిన బాద్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉంటుందని గుర్తు చేశారు. కోర్టు ఆదేశాలు లేకపోయినా కూల్చివేతకు సహకరించిన పోలీసు అధికారులపై నివేధిక తెప్పించుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రామగుండం పోలీసు కమీషనరుకు సూచించారు. ఇంటిని కూల్చివేయడం జిల్లాలో చోటుచేసుకున్న అతి అమానవీయ ఘటనగా ఆయన పేర్కొన్నారు. జరిగిన ఘటనపై బాద్యత వహిస్తూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సమాదానం చెప్పాలని, సైతం విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయించాలన్నారు. వయసుమళ్ళిన వృద్ధ దంపతులను రోడ్డున పడవేసిన పాపం ఊరికే పోదని ఆగ్రహించారు. స్వార్థ రాజకీయాలకు సామాన్యుడు బలి అయ్యాడని, దీని వెనక ఉన్న రాజకీయ శక్తులను ఎవ్వరినీ వదిలిపెట్టబోమని, బాధితులకు అండగా ఉంటామని వారికి న్యాయం జరిగే వరకు తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. గూడు కూలగొట్టి గోసపెట్టిన పోలీసులప చర్యలు తీసుకొని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు కమీషనరు శాఖా పరంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, నాయకులు పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, వెల్లం పల్లి శ్రీనివాసరావు, శిలివేరు ఓదెలు, బెజ్జంకి దిలిప్ కుమార్, శివంగారి సతీష్, శాత రాజు రమేష్, మహేందర్ యాదవ్, కొమిరి శెట్టి రమేష్, ముస్త్యాల సంతోష్, మోర మనోహర్, మొలు గూరి రాజవీరు, అన్వేష్ యదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి



**గద్వాల జిల్లా ప్రతినిధి 2 ఏప్రిల్ (ప్రజాదర్బార్):**
గద్వాల జిల్లా కలెక్టరేట్ లో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని అన్నారు. బడుగు కులాలను ఏకంచేసి భూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో ప్రజలకు అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారా యణ, నర్సింగరావు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సి సంక్షేమ శాఖ అధికారిని సరోజ, వివిధ శాఖల అధికారులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన. ఎమ్మెల్యే




**తల్లాడ, ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్) :**
మండలంలోని నారాయణపురం గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్. ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి. మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల వెలుగు నింపేందుకు తీసుకు వస్తున్నామని అందులో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే గారు అన్నారు. ఈ పథకాన్ని ప్రతి అర్హత కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలు అవ్వాలని సన్న బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే ఉన్నత అధికారులను ఆదేశించారు. ఈ పథకం విజయవంతంగా అమలు కావడానికి ప్రజలందరూ కలిసి భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే. మాట్లాడి వారి సమస్యలను ఆలకించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# పేదలకు పంచే బియ్యం పై రాజకీయాలు చేయడం బాధాకరం



**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ , ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడికి కడుపునిండా మంచి భోజనం అందించాలనే ఉద్దేశంతో రేషన్ కార్డులో ఎంతమంది సభ్యులు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పర్వదినం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు హుజూర్నగర్ శాసనసభ్యులు మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్నగర్ పట్టణంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ప్రతి పేదవాడు ఈ కార్యక్రమ%శీ% పట్ల చాలా సంతోషంగా ఉన్నారు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు అక్కసు తోటి పేదవాడికి పంచే సన్న బియ్యం పంపిణీ పై రాజకీయాలు చేయడం విచారకరం. సందట్లో సడే మియా గా బిజెపి పార్టీ పెద్ద ప్రజలకు పంచే సన్న బియ్యం పై కూడా రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందని, ఈ చర్యల పట్ల పేద ప్రజలు కూడా ఆ పార్టీని చీదరించుకొనే రోజులు దగ్గరలో పడ్డాయని అన్నారు. మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి పార్టీ మత రాజకీయాలు చేయటం అలవాటే అందుకని గత శాసనసభ ఎన్నికల్లో బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పింది. చివరికి హుజూర్నగర్ నియోజకవర్గం బిజెపి పార్టీకి 2వెలు నుంచి 3వేల ఓట్లు వచ్చేటట్లు చేసిన ఇంకా తగిన బుద్ధి రావడం లేదని అన్నారు. పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న కానీ ఇంకా ఎలాంటి పథకాలు ప్రజలకు అందడం లేదని కళ్ళు ఉండి కూడా కళ్ళులేని కబోదుల్లాగా మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలలో భాగంగా ఉచిత బస్సు పథకం, 500 రూపాయలకు సబ్సిడీ సిలిండర్, రెండు లక్షల రుణమాఫీ ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ జరిగిందని ఇది 100 కి 100 శాతం జరిగిందని అన్నారు. అలాగే రైతుబంధు పథకం కింద ఎకరానికి 6000 చొప్పున రెండు కార్లకు 12 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాని మొత్తాన్ని ఖాళీ చేసి వెళ్లారు. అయినా గాని ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కులగనన తీర్మానం చేయించి బీసీలకు ఎస్సీలకు వర్గీకరణ చేయించిన ఘనత ఈ భారత దేశ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వానికి దక్కింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే సన్న బియ్యం లో మా వాటా ఉందని ఇంత రాద్ధాంతం చేస్తుంటే మరి బిజెపి పాలన ప్రాంత రాష్ట్రాలలో కూడా సన్న బియ్యం పంపిణీ చేయవచ్చు కదా అని అన్నారు. బిజెపి పార్టీ వారు మత రాజకీయాలు చేస్తూ హిందూ మతాన్ని మేము ఒక్కళ్ళమే




రక్షిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటూ, భారతదేశం ఒక నూకవాద ప్రజాస్వామ్య దేశం ఈ దేశంలో అన్ని మతాలు స్వేచ్ఛగా అన్నదమ్ముల వలె ఉంటారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ వారిపై రెచ్చగొట్టే పోస్టులు మరియు వ్యాఖ్యలు చేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కూడా కోరనున్నట్లు తెలిపారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇతర రాజకీయ పార్టీల నాయకులను మరియు కార్యకర్తలను రాజకీయ కక్షలతో కేసులు పెట్టడం రాజకీయంగా మానసికంగా ఇబ్బంది పెట్టారని, కాంగ్రెస్ పార్టీ గత 50 సంవత్సరాలు అధికారంలో ఉన్న గాని ఇప్పటివరకు ఏ పార్టీ నాయకులను కక్షపూరితంగా ఇబ్బందులు పెట్టలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్ రుణపంగ నాగయ్య, కుంకు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంశెట్ల రమేష్ బాబు, పాల్వాయి కృష్ణమూర్తి, మాజీ సర్పంచులు మలిగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, చింతమల్ల సైదులు,జంగిలి వెంకటేశ్వర్లు, మండల ఎస్టి సెల్అధ్యక్షులు పాండు నాయక్, కిసాన్ సైల్ అధ్యక్షులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్, కాంగ్రెస్ నాయకులు కర్రీ సూరిబాబు, గుంటూరు శ్రీనివాస్, గజ్జల కోటేశ్వరరావు,గంట సైదులు, మచ్చ రవి, మారయ్య గౌడ్, డీసీఎం నాగరాజు, ఊట్కూర్ నటరాజ్, సిద్ధపంగు రామకృష్ణ, వీర బాబు,సాయి, సతీష్, వినోద్, మచ్చ రవీంద్ర కుమార్, పాల్వాయి గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, ఉప్పల పుల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయడం చరిత్ర అవుతుంది



(ప్రజాదర్బార్/ మహబూబునగర్)

ప్రభుత్వం చౌకధర దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. మహబూబ్నగర్ పట్టణంలోని వీరన్నపేట, కిసాన్ నగర్ (బండ్ల గేరి) చౌక ధర దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో గత ప్రభుత్వం పేదలకు నిత్యావసర సరుకులు కూడా సక్రమంగా పంపిణీ చేయలేదని, చౌక ధర దుకాణాల్లో అన్ని సరుకులు పంపిణీ ఎత్తివేసి కేవలం దొడ్డు బియ్యం మాత్రమే పంపిణీ చేశారని విమర్శించారు. గత పదివేల ప్రభుత్వ పాలనలో కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం మరికొన్ని సరుకులు పేదలకు అందించేలా ప్రయత్నిస్తోంది అని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఒక విప్లవాత్మక కార్యక్రమంలో నిర్వహిస్తుందని, ఎలాంటి అవకతోకలు జరగకుండా ప్రజలకు సన్నబియ్యం పంపిణీ కచ్చితంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు. రైతులు సన్నోడ్లు పండించే విధంగా వారిని ఒప్పించి, ఓట్ల రూపాయలు వారికి అందించి ఈరోజు పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మన పిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ హాస్టల్లో, పాఠశాలల్లో కూడా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ సంవత్సరం మొత్తం 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉందని, ఇప్పటివరకు 25 లక్షల టన్నుల బియ్యం సేకరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ఉగాది నుండి సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు సరఫరా చేస్తామన్న హామీ మేరకు సన్నబియ్యం పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించినట్లు తెలిపారు. బుధవారం మహబూబ్నగర్ నియోజకవర్గంలో జిల్లా కేంద్రంలోని వీరన్నపేటలో ప్రారంభించినట్లు కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని, దొడ్డు బియ్యాన్ని రకరకాలుగా వాడుకోవడం జరిగిందని తెలిపారు. పేదలకు రేషన్ షాపుల ద్వారా పోషక విలువలు గల సన్న బియ్యం పంపిణీనీ పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 506 చౌక ధర దుకాణాల ద్వారా కొత్తగా మంజూరు చేసిన వాటిని కలుపుకొని రెండు లక్షల 44 678 మంది కార్డులు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీకి 5228 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయింపు చేసినట్లు తెలిపారు. వీరన్న పేటలో 1000 మంది కార్డు దారులకు చౌకధర దుకాణం 19 ద్వారా 168 క్వింటాళ్ల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో తూకంలో గానీ, నాణ్యతలో గాని ఎటువంటి ఫిర్యాదు వచ్చిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, కూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బేకరీ అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల సంస్థ డిఎం రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను నెరవేస్తాం

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 ( ప్రజా దర్బార్) :

తెలంగాణ బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ గా పేరు పొందిన బహుజన వీరుడు నిజాం పాలకులను మొగల్ చక్రవర్తులను తరిమికొట్టిన ఘన చరిత్ర కలిగిన ఘనవీరుడు గౌడ కుటుంబానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి వేడుకలను వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో సర్దార్ సర్వాయి పాపన్న నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు, ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను జరుపుకోవడం అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు, తెలంగాణలోని చత్రపతి శివాజీ గా పేరు పొందిన మరో వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న కే దక్కిందని ఆయన సందర్భంగా అన్నారు, అంతేకాక ఎన్నో కోటలను జయించిన అప్పటి నిజాం పాలకులు మొగల్ సామ్రాజ్యం తిప్పి కొట్టిన చరిత్ర ఆయనకు దక్కిందని అన్నారు, తెలంగాణలో సర్దార్ సర్వాయి పాపన్న జయించిన కోటాలను చెక్కుచెదరకుండా కాపాడుకునే బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నప్పటికీ గత ప్రభుత్వాలు సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను కప్పిపుచ్చినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను అధికారికంగా ఈ తెలంగాణలో నిర్వహించడమే కాక సర్దార్ సర్వాయి పాపన్న కు ఒక పేరు ప్రతిష్టలు తీసుకువస్తూ చిరస్మరణీయంగా ఆయన సేవలను గుర్తుపెట్టుకునేందుకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మన మహేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుయాష్కి గౌడ్ తో పాటు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఉన్న గౌడ కులంలో మంత్రులు పనిచేసిన శ్రీనివాస్ గౌడ్ తో సహా రాజకీయాల కచ్చితంగా ఈ తెలంగాణలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న గౌడ కులస్తులను గుర్తిస్తూ ఆదుకుంటున్న ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉందని పేర్కొన్నారు, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి నేతృత్వంలో వనపర్తి జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రారంభోత్సవానికి నోచుకోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ చేస్తామని, కొంతమంది దుష్ట శక్తులు సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహాన్ని ప్రారంభించకుండా అడ్డుకుంటూ రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, అలాంటి దొంగలను భరతం పట్టక తప్పదని ఆయన హెచ్చరించారు, వనపర్తి జిల్లాల్లో పాలిటెక్నిక్ కళాశాల ముందు ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు, గతంలో జరిగిన అక్రమాల పైన అవినీతిపైన విచారణ జరిపిస్తూ మోసగాలను బహిర్గతం చేస్తామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా గౌడ సంఘం నాయకులు సురేష్ గౌడ్, పి రమేష్ గౌడ్, గౌడ గీత కార్మిక సంఘం కళ్ళు సొసైటీ అధ్యక్షులు రామస్వామి గౌడ్, కృపానందం గౌడ్, జనార్ధన్ గౌడ్, మధుసూదన్ గౌడ్, దొడగుంటపల్లి నరేందర్ గౌడ్, నాగరాజ్ గౌడ్, అశోక్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, బాలరాజు గౌడ్, బాలా గౌడ్, భూషణ్ధర్ గౌడ్, గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు ఈశ్వరయ్య గౌడ్, ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పార్థసారథి గౌడ్, మన్మధ గౌడ్, రామన్ గౌడ్, బిజెపి పార్టీ నుంచి అక్కల రామన్ గౌడ్, గుమ్మడం శ్రీనివాస్ గౌడ్, డి, నారాయణ, బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, జై గౌడ్ ఉద్యమ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,మాజీ జెడ్పిటిసి లోక్నాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బి, కృష్ణ, పరశురాం, దళిత సంఘాల నుంచి కొల్లాపూర్ టైగర్ దళిత బాంధవుడు కోళ్ల వెంకటేష్ మాదిగ, కొల్లాపూర్ టైగర్ ప్రజా వాగేయకరుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ప్రజల మంచిగా వనపర్తి జిల్లాల్లో పేర్పొందిన రాజారాం ప్రకాష్, ఇతర కులాలకు చెందిన నాయకులు, గౌడ కులానికి నాయకులు చెందిన తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళు లు అర్పించారు, ఈ సందర్భంగా కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన ప్రజావాగ యకరుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాజారాం ప్రకాష్ సర్దార్ సర్వాయి పాపన్న విశిష్టత ఆయన చేసిన సేవలను పాటల రూపంలో అద్భుతంగా తన కళ నైపుణ్యాన్ని ప్రదర్శించారు , కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన అనేకమంది కవులు కళాకారులు వనపర్తి లో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జాతికి చాటి చెప్పడం వనపర్తి ప్రజలు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తో సహా అనేక మంది గౌడ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.




# మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి



ఆసిఫాబాద్ ప్రజాదర్బార్:-

మహనీయులు దేశానికి అందించిన సేవలు భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి హాజరై మహనీయుల జయంతి వేడుకల నిర్వహణపై అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఇందులో భాగంగా మహనీయుల జయంతి రోజున విగ్రహాల అలంకరణ, వేదికల ఏర్పాట్లు చేయాలని, గ్రామాలలో, మండల కేంద్రా లలో, జిల్లా కేంద్రంలో ఉత్సవాలను ఘనం గా నిర్వహించాలని తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలి టీలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రత్యేక అధికారిగా వ్యవహరి స్తారని, అధికారి సమన్వయంతో వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణకు చర్యలు చేపట్టాలని, జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం కొరకు అవసరమైన స్థలం ఎంపిక చర్యలు తీసుకుంటామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడూ ్యల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, నాయకులు సుభాష్, తుకారాం, అశోక్, చరణ్ దాస్, కేశవరావు, డోంగ్రే సునీల్, కుడుక శ్రీనివాస్, జోడే శివరాం, దుర్గం సూరజ్, చునార్కర్ లింగయ్య, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గుత్తి కోయ గిరిజనులతో మంత్రి ఆత్మీయ సమ్మేళనం



తాడ్వాయి/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్,ఏప్రిల్ 02(ప్రజాదర్బార్):

అడవిలోని చెట్ల ను నరకాకుండా రక్షించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. బుదవారం తాడ్వాయి మండలం కేంద్రం లోని సమ్మక్క సారక్క కల్యాణ మండపంలో గుత్తి కోయ గిరిజనులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, కరెంట్ సమస్య, వాటర్ సమస్య, రేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని గుత్తి కోయ గిరిజనులు కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య రాకుండా వాటర్ మీకు ట్యాంకర్ లతో మీ గ్రామాలకు పంపిస్తానని, త్వరలో బోర్లు వేయిస్తానని, అడవులను నరకకుండా కాపాడాలని సూచించారు. అనంతరం మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజన కుటుంబాలకు రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ,ఎఫ్ డి ఓ, డి ఎస్ పి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల ప్రత్యేక అధికారి రాంపతి, మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని 84 గుత్తికొాయ గ్రామాల ముఖ్యమైన పెద్దలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు

# సర్వాయి పాపన్న గౌడ్ ఒక స్ఫూర్తి ప్రదాత

(ప్రజాదర్బార్/ మహబూబునగర్ :

సర్వాయి పాపన్న గౌడ్ ఒక స్ఫూర్తి ప్రదాత అని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మహబూబ్నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీ లోని గ్రీన్ ఫీల్డ్ లో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ విజయేంద్ర బోయి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్యుడు కూడా సంకల్పం ఉంటే చక్రవర్తి కావచ్చు అని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగల్ చక్రవర్తులను ఎదిరించి రుజువు చేశారని ఆయన గుర్తు చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఉందని ఆయన తెలిపారు. భావితరాలకు వారి చరిత్రను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇస్తున్న నిజమైన నివాళి అని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ మత, జాతి విభేదాలు లేకుండా సమ సమాజ నిర్మాణం కోసం పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల పై కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బేకరీ అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని ఆర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు

# యన్మంగండ్ల గ్రామంలో సన్న బియ్యం పంపిణీ

(ప్రజాదర్బార్/నవాబుపేట) ఏప్రిల్ 2:

జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని నవాబుపేట మండలం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జడ్చర్ల ఎమ్మెల్యే సోదరులు దుష్యంత్ రెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మా పిల్లలు భారత్ లోనే పెరగాలి

(ప్రజాదర్బార్ హైదరాబాద్)

తన పిల్లలు భారతదేశంలో పెరిగితేనే ప్రయోజకులు అవుతారని ఓ అమెరికన్ తల్లి (ఎస్ ఎం) లో పోస్ట్ చేశారు. ఢిల్లీలో గత నాలుగేళ్లుగా నివాసం ఉంటుందా క్రిస్టిన్ ఫిషర్ ఈ పోస్ట్ పెట్టారు.'సంపాదనపరంగా అమెరికా ఉత్తమం కావచ్చు.. కానీ సంతోషం మాత్రం భారత్ లోనే దొరుకుతుంది.'అన్నారు. ఇక్కడ నివసిస్తే భావోద్వేగాలను హ్యాండిల్ చేయవచ్చు, అలాగే లోతైన సంబంధాలు ఏర్పరచుకోవచ్చు. సర్దుకుపోవడం కూడా భారత్ లోనే అలవాటు అవుతుంది. కృతజ్ఞతా భావం పెరుగుతుంది. అని పోస్ట్ చేశారు.

# లైంగిక దాడులపై మంత్రి సీతక్క సీరియస్

(ప్రజాదర్బార్/హైదరాబాద్)

ఇటీవల జరిగిన లైంగిక దాడులపై మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు. ఉరుకొండ పేట, హైదరాబాద్ లంజదాగుల గతనులపై మంత్రి సీతక్క తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి సంబంధిత పోలీసు అధికారులు, మహిళా సంక్షేమ శాఖ అధికారులతో మాట్లాడారు. లైంగిక దాడులకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. లైంగిక దారులతో సంబంధం ఉన్న నిందితులందరినీ గంటల వ్యవధిలోని అరెస్టు చేస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సఖీ సెంటర్ సంరక్షణలో బాధితులను సంరక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పలేదు

(ప్రజాదర్బార్/మహబూబు నగర్ టౌన్: ఏప్రిల్ 2బీ

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట చెప్పలేదని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మహబూబ్నగర్ నియోజకవర్గ పరిధిలోని ఓబులాయపల్లి గ్రామంలో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న వారికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించిందని అందుకే గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఎవరికి ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. రానున్న రోజుల్లో రేషన్ షాపుల్లో మరికొన్ని సరుకులు అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఓబులాయపల్లి గ్రామంలో చేపట్టిన జై బాబు జై భీమ్ జై సమిధన్ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని, ఇది మన హక్కులు హరించే కుట్రని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బేక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, నాయకులు రామచంద్రయ్య శ్రీనివాస్ యాదవ్, గోవిందు యాదవ్ మల్లు అనిల్ రెడ్డి, చిన్నా అనిల్, కురుమయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఈ వెంకటయ్య, ఆర్ వెంకట్ రాములు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

# బహుజన పాలకుడు సర్వాయి పాపన్న గౌడ్

(మహబూబ్నగర్, ప్రజా దర్బార్ ఏప్రిల్ 2బీ)

సర్వాయి పాపన్న గౌడ్ బహుజన నాయకుడు అని మాజీ మున్సిపల్ చైర్మన్ కోరమోని నర్సిములు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ తరఫున పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న అని ఆయన అన్నారు. తెలంగాణలో ఆయన సేవలు మరువరానివి అని ఆయన పేర్కొన్నారు

# మహబూబ్నగర్లో పోలీస్ యాక్ట్ 1861 అమలు

(ప్రజాదర్బార్/మహబూబ్నగర్)

మహబూబ్నగర్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు ఈ నెల రెండవ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా అంతట 30 పోలీస్ యాక్ట్ 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డి జానకి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీసు ఉన్నతాధికారుల నుంచి అనుమతి లేకుండా ఎలాంటి సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు జరుపకూడదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జండా కర్రలు, గుడ్డ కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, నేరాలకు పురిగొల్పే ఎటువంటి ఆయుధాలను కూడా వాడకూడదని ఈ చట్టం చెప్తుందని ఎస్పీ తెలిపారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారి తీసే పబ్లిక్ మీటింగ్లను అలాగే జన సమూహం పోవుట వంటివి నిషేదించ బడ్డాయని తెలిపారు. రాళ్లను పోగు చేయడం, రాళ్లు పట్టుకొని సంచరించడం వంటివి కూడా నిషేధమని తెలిపారు. లవ్ స్పీకర్లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధం. ఈ నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 చట్టం కింద శిక్షార్హులు అవుతారని ఎస్పీ పేర్కొన్నారు

# సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**యాదాద్రి(బీబీనగర్) ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్) :**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రం లోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతో 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి స్వంత ప్రయోజనాలు నెరవేర్చుకోవాలని చూస్తు న్నారని అన్నారు. 1969 లో జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రభావంతో కేంద్రంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని కేటాయిస్తూ అందుకు 2500 ఎకరాల భూమిని సేకరించి యూనివర్సిటీకి అప్పజెప్పిందని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 400 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు ఇస్తున్నట్టుగా అగ్రిమెంట్ చేసుకున్నాడని, అట్టి భూమిలో ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో ఆ తరువాత వచ్చిన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అట్టి ఒప్పందాన్ని రద్దు చేయడంతో అట్టి భూమిని తిరిగి యూనివర్సిటీకి రప్పించడం కోసం గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు సుప్రీంకోర్టు వరకు వెళ్లి అట్టి భూమిని తిరిగి రాబట్టుకోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రే కొట్లాడి తెచ్చినట్టుగా చెప్పుకుంటున్నారని అన్నారు. ఒకవేళ కొట్లాడి తెచ్చిన మాట వాస్తవమే అయితే ఆ భూమిని యూనివర్సిటీకి అప్పగించకుండా అట్టి భూమి మీద మీ పెత్తనం ఏంటని ప్రశ్నించారు. ఆ భూమి నేడు ఔషధ మొక్కలతో పాటు ఇతర వృక్ష జాలం, జంతుజాలంతో అటవీ భూమిగా ఉన్న ఆ 400 ఎకరాల్లో అర్ధరాత్రి పూట ఇటాచీలు, జెసిబి లను పంపి చదును చేస్తున్న సమయంలో నెమలులు, జింకలు, పక్షులు ఇతర జీవరాశుల యొక్క ఆహాకా రాలు ముఖ్యమంత్రికి వినబడట్లేదా అని అన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి ప్రభుత్వం వందలాది ఎకరాల భూమిని యూనివర్సిటీకి అప్పజెప్పితే ప్రస్తుత ముఖ్యమంత్రి అట్టి భూములను తెగనమ్మే ప్రయత్నం చేస్తున్నా డని, ఇట్టి తప్పుడు విధానాన్ని సర్వత్రా ఖండించాలని అన్నారు. యూని వర్సిటీ కి సంబంధించిన భూములను కాపా డు కునే ప్రయత్నంలో ఆ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు ప్రతిఘటిస్తుంటే ప్రభుత్వం పోలీసుల చేత లాఠీచార్జీలు చేయించడం, అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ల లో కుక్కడం చూస్తుంటే ఇది ప్రజా పాలన కాదని, నియంత పాలనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం, దాని అనుబంధ ప్రజా సంఘాలకు సంబంధించినటువంటి నాయ కులను ఇంటి వద్దకు వెళ్లి ముందస్తు అరెస్ట్ లు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తాను తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకొని అట్టి భూమిని యూనివర్సిటీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, నాయకులు సిహెచ్ నరహరి, బానోతు కుమార్, నోముల ఎల్లారెడ్డి, లింగాల బాలకృష్ణ, పబ్బతి యాదగిరి, పాశం బాలయ్య, మధురగల్లు విష్ణు, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరో నాలుగేండ్లు ఉచిత బియ్యం

**కేంద్రం చొరవతో పేదలకు ఉచిత బియ్యం పంపిణీ.**
**ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు.**
**కరోనాకాలం నుండి ఆదుకుంటున్న ప్రధాని మోడీ.**
**బిజెపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ విజయ్**



**ప్రజాదర్బార్, యాచారం, ఏప్రిల్ 02:**
కరోనా కాలం నుండి ఇప్పటివరకు నిరుపేద ప్రజలకు అండగా నిలబడి ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని నంది వనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ బిజెపి సీనియర్ నాయకులు విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో నాలుగేళ్ల పాటు పేదలకు ఉచిత బియ్యం పంపిణీ చేయనున్నారని నిరుపేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కరోనా కష్టకాలం నుండి నేటి వరకు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేద, మధ్యతరగతి ప్రజలందరికీ కుటుంబంలో ఒక్కరికి ఐదు కిలోల చొప్పున కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యాన్ని అందిస్తున్న ఏకైక కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని అన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక్క కిలో మాత్రమే కలిపి ఇస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటివరకు కేంద్రంలో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేని విధంగా ఒక్క బిజెపి ప్రభుత్వం మాత్రమే ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వము కూడా ప్రవేశపెట్టలేనని సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం మాత్రమే ప్రవేశపెట్టిందని అన్నారు. కావున మరో నాలుగేళ్ల వరకు ఈ ఉచిత బియ్యం పంపిణీ కొనసాగుతూనే ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, నంది వనపర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుకున్నోడికి తప్పుకున్నంత..!



**ప్రజాదర్బార్, యాచారం, ఏప్రిల్ 02:**
ఏ ప్రాంతంలో అయినా అక్రమంగా మట్టి తరలిస్తున్నారు అంటే ఇట్టే వాలిపోతారు అధికారులు. కానీ ఆ గ్రామంలో అక్రమంగా చెరువులో నుండి మట్టిని తరలిస్తున్న కానీ అటువైపు ఏ శాఖ అధికారులు కూడా కన్నెత్తి చూడడం లేదు అంటే వారికి ఏ స్థాయిలో ముడుపులు అందినాయో ఇట్టే ఊహించుకోవచ్చు. సామాన్య ప్రజలు తమ ఇంటి నిర్మాణం కోసం మట్టిని తరలించితేనే అధికారులు ఇట్టే వాలిపోయి ట్రాక్టర్లను, జెసిబిలను పట్టుకొని డ్రైవర్లపై, యజమానులపై కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తారు. మరి యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో కాముని చెరువులో అక్రమంగా టన్నులకొద్దీ మట్టిని తరలిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే పట్టపగలు జెసిబిల సాయంతో ట్రాక్టర్లలో మట్టిని నింపి తరలించి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమంగా మట్టి తరలిస్తుంటే చర్యలు తీసుకోకపోవడం ఏంటని, సామాన్యులకు ఒక న్యాయం! పత్రికా విలేకరులకు ఒక న్యాయమా! అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని ఎవరు వచ్చినా నేను చూసుకుంటానని చెప్పుకొని యదేచ్ఛగా పట్టపగలే మట్టిని తరలిస్తున్న వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో చెరువుల పూడికతీతల సమయంలో ప్రభుత్వమే రైతులకు మట్టిని తరలించకపోవచ్చునని చెప్పారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం చెరువుల పూడికతీతకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. అలాంటిది ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా మట్టిని తరలించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కాముని చెరువులో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని ఎక్కడికి తరలించారు? ఎవరు అమ్ముకున్నారు? ఎవరు కొనుగోలు చేశారు? అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేపట్టి చెరువులో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంత పెద్ద ఎత్తున మట్టిని తరలించిన పత్రిక విలేఖరి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. పత్రికా విలేకరుల ముసుగులో కొందరు ఈ విధంగా మట్టి దందా చేయడం ఎంతవరకు సమంజసం అని, సామాన్య ప్రజలకు అండగా నిలబడాల్సిన విలేకరులు ఇలా అక్రమ దందాలకు పాల్పడితే ఎలా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# పేద వారికి నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2(ప్రజాదర్బార్)**
ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో పాత గంజిలోని చౌక ధర దుకాణం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సభాపతి ప్రారంభించారు. అనంతరం ధరూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో పేద వారికి సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు ప్రజా పంపిణీ పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాలు ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలో నూతనంగా 22,404 రేషన్ కార్డులను మంజూరి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,48,122 రేషన్ కార్డుల ద్వారా 8,52,122 మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా నెలకు 5,582 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**ఆసిఫాబాద్ ప్రజాదర్బార్:-**
బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, అధికారులు, గౌడ సంఘం నాయకులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల నాయకులతో హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పాపాన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహుజనుల కొరకు రాజ్యాధికార పోరాటాలు చేసిన యోధుడు, మొగలాయిల దౌర్జన్యాలకు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఇలాంటి మహనీయుల చరిత్రను భావితరాలకు అందించేందుకు అందరం సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సజీవన్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, గౌడ సంఘం నాయకులు బాలేష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, మహిళ సంఘ అధ్యక్షురాలు అన్నపూర్ణ, వెనుకబడిన తరగతుల కులాల ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూములపై ప్రభుత్వ వైఖరి సరికాదు - సిపిఎం

**చిట్యాల ఏప్రిల్ 02 (ప్రజా దర్బార్)**
హైదరాబాద్ గచ్చిబౌలి లోని సెంట్రల్ యూనివర్సిటీ భూమిని ప్రైవేటు వారికి అప్పగించాలనే ప్రభుత్వ యోచన విరమించుకోవాలని సిపియం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాలలో బుధవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి రోడ్డు పై రాస్తారోకో, నల్ల జెండాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 ఎకరాల యూనివర్సిటీ ప్రభుత్వ భూములను కారుచౌకగా అక్రమ పద్ధతుల్లో కొల్ల గొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల భూమిని ప్రభుత్వం బడా పారిశ్రామిక సంస్థల అధిపతులకు అప్పజెప్పడాన్ని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. సిపియం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,జిట్ట సరోజ లు మాట్లాడుతూ ఆందోళనలు చేసే యువజన, విద్యార్థి సంఘాల నాయకుల పై అక్రమ అరెస్టు లు,కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భూములను యూనివర్సిటీ కి అప్పజెప్పక పోతే రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,యాదయ్య, మెట్టు నర్సింహా,అక్కెనపల్లి నాగయ్య,నెలికంటి నర్సింహా, కోనేటి రాములు, గుడిసె లక్ష్మినారాయణ,జిట్ట స్వామి, పంది నరేష్,మాదరబోయిన వెంకన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు అర్జున్, మహేష్, గట్టయ్య, కడగంచి అండాలు, బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చేది మోడీనే..ఫోటో ఎందుకు పెట్టరు?

**ములుగు,ఏప్రిల్ 02(ప్రజాదర్బార్):**
ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన' అనే జాతీయ పంపిణీ పథకం ద్వారా సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం ఎందుకు పెట్టరని బిజెపి మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు అన్నారు. బుధవారం ములుగు మండలం బండారుపల్లి లోని రేషన్ షాపును బిజెపి మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు సందర్శించి మాట్లాడుతూ సొమ్మొకరిది సోకొకరిది అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం ఇస్తుందని,ఇంకా ఐదు సంవత్సరాల వరకు ఇలానే ఇస్తారని వారు అన్నారు. నరేంద్ర మోడీ చిత్రపటాన్ని రేషన్ షాప్ బయట పెట్టి ప్రజలకు తెలియజేశారు. నిరుపేదల సంక్షేమమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం అని, కరోనా సమయం నుండి కేంద్రం రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత బియ్యం అందజేఇస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది కేవలం ఒక కిలో మాత్రమే అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా రేషన్ షాపులో ఇచ్చే రసీదులను తీసుకుని వెళ్లాలని,ఒక్కసారి ఆ రసీదులో ఉన్నది చదివితే ఎవరు ఇస్తున్నారో అర్థం అవుతుందని అన్నారు. ప్రజల భాగుకోరే ప్రభుత్వం బిజెపి అని,భవిష్యత్ లో ఏ ఎన్నిక జరిగినా బిజెపి పార్టీకి ఓటు వేయాలని, ప్రతి నిరుపేదకి న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రతి రేషన్ షాప్ లో కూడా ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను రేషన్ షాపులో కచ్చితంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు కూడా మోడీ ఫొటో పెట్టె విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా కార్యాలయం కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, బిజెపి నాయకులు ఆముదాల భిక్షు గౌడ్, వైనాల సంపత్, బీజేవైఎం నాయకులు కుక్కల పవన్ కళ్యాణ్, అప్పాని సురేష్, గుండ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## సన్న బియ్యం పంపిణీనీ ప్రారంభించిన సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల

**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (03ఏప్రిల్ ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న భియ్యం పంపిణి కార్యక్రమన్ని పెంచికల్ పేట్ మండలం లోనీ లోడిపల్లి గ్రామంలోనీ షాప్ నెంబర్ 2416008 లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ప్రారంభించరు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు, ఎంపీడీఓ ఆల్బర్ట్, ఎస్సై కొమురయ్య మరియు పంచాయితీ కార్యదర్శి శ్రీధర్, రేషన్ డీలర్ బాపురావ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**ఆసిఫాబాద్ ప్రజాదర్బార్:-**
జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సి. సి. రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేసి 100 శాతం పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి పంచాయతీరాజ్ ఈ.ఈ., డి.ఈ.ఈ., ఎ.ఈ.ఈ. లతో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనుల పురోగతి, ఎం. బి. రికార్డులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు మంజూరైన సి. సి. రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో 100 శాతం పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనులు ప్రారంభించి మధ్యలో నిలిపివేసిన గుత్తేదారులు, ఏజెన్సీలు పనులు పూర్తి చేయాలని, ఎట్టి పరిస్థితులలో అసంపూర్తిగా ఉండకూడదని తెలిపారు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39
Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com